REGD. NO. A. 40 ఏడి ప్రతి 0-3-0 శుక్రవారం 10-10-58

ఉదయిని

సంపుటి 30 ‡ మేనేజింగు ఎడిటరు : నెల్లూరు వెంకట్రామానాయుడు :: సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ‡ సంచిక 41

పెన్నలో పడవమునిగి నల్గురు మరణం?

సజ్జాపురంవద్ద దుస్సంఘటన

ఈనెల 9 తేది ఉదయం పుభృతంగా వచ్చిన పెన్నానది ప్రవాహంలో, సజ్జాపురంనుండి 8 మంది ప్రయాణీకులతో మక్తాపురంకు వెడుతుండిన చిన్నపడవ మునిగిపోయి ప్రమాదానికి గురయిందనీ, పడవలో వుండిన 8 మందిలో 4గురు ఎట్లనో యీది ఒడ్డుజేరారనీ, మిగతా నలుగురు ప్రవాహంలో కొట్టుకొనిపోయారనీ తెలుస్తున్నది. ఈ నల్గురి జాడ యింతవరకు తెలియడంలేదట.

ఇరువురి శవాలుమాత్రం నీటిలో తేలుతూ కొట్టుకొనిపోతుండగా, పొట్టేపాళెం వాస్తవ్యులు, నెల్లూరు ఆనకట్టవద్ద వుండిన లస్కరులు చూచారనీ జెప్తున్నారు.

పడవ మునిగి ప్రయాణీకులు కొట్టుకొని పోయిన విషయం తనతో మక్తాపురం గ్రామస్తులు ధృవపరచినట్లు పొట్టేపాళెం వాస్తవ్యులు శ్రీ పల్లంరెడ్డి సుందరరామరెడ్డి, పత్రికావిలేకరులతో జెప్పారు.

ఈ పడవ ప్రమాద వుదంతాన్ని అధికార వర్గాలుమాత్రం ఇంతవరకు ధృవపరచడంలేదు. —మా. వి.



అప్యాయ్తులై కార్యక్రమాన్ని రద్దుచేసుకొని హైదరాబాదుకు పోతుండిన గవర్నర్ శ్రీ పట్టాభి గత 26 తేది నెల్లూరు స్టేషన్‌లో పిడోక్కలు. చిత్రంలో కూర్చున్నవారు ఎడమనుండి:— గూడూరు సబ్‌కలెక్టరు లూథర్; డి. యస్. పి. ఆనందరాం; కలెక్టరు శ్రీనివాస్‌చారి; గవర్నరు పట్టాభి. నిల్చున్నవారిలో చంగన్న, యస్. బాలకృష్ణారెడ్డి (వాకాడు); కాన్సిలు సభ్యుడు డాక్టరు యం. వి. కృష్ణారెడ్డిగారలు కలరు.

ఏ. ఆర్. కాలేజీ విద్యార్థులసమ్మె: నిరాహారదీక్ష

సానుభూతితో పరిశీలనకు కార్యదర్శి సుముఖత: సమ్మె విరమణకు విద్యార్థులవిముఖత: కాలనిర్ణయంలేకుండా కాలేజీమూత

పదిరోజులుగా నెల్లూరు వి. ఆర్. కాలేజి విద్యార్థులు వెయ్యిమంది జేస్తున్న సమ్మె యింకా కొనసాగుతున్నది. 8 తేది పుదయంనుండి యిద్దరు విద్యార్థులు కాలేజివద్ద నిరాహారదీక్ష జేస్తున్నారు. ఇప్పటివరకు సమ్మె ప్రశాంతంగానే సాగుతున్నది.

మొన్నిరోజులు విద్యార్థులు కాలేజికి హాజరుకానందునను, కాలేజివద్ద సమ్మెదార్లు అడ్డుపడకుండా పోలీస్‌సహాయం ఏర్పాటుజేసినా విద్యార్థులు రానందున, అవాంఛనీయ సంఘటనలకు అవకాశంలేకుండా, ప్రిన్సిపాలుగారు 9 తేది మధ్యాహ్నంనుండి కాలనిర్ణయం లేకుండా కాలేజిని మూసివేశారు.

9 తేది కొందరు పత్రికా ప్రతినిధులు, పౌరులు విద్యార్థులమధ్య – కాలేజి మేనేజిమెంటు మధ్య సామరస్యానికై కృషిజేశారుగాని, విద్యార్థుల మొండిపట్టుదలవల్ల, వారికృషి విఫలమైంది.

ఇంటర్మీడియట్ రద్దుగావడంతో విద్యార్థుల సంఖ్య 800 తగ్గిపోయింది. దీనివల్ల కాలేజి బడ్జెటులోటు 60 వేలకుపైగా వుంటుందని అంచనా. ఈ నష్టాన్ని భర్తీ చేయటానికి కాలేజి కమిటీ మే 31 తేది వరకూ ఫీజులు ట్యూషనుఫీజు పెంచుటకు నిర్ణయించింది. ఆవిధంగానే పెందటి టరంకు పరీక్షలు జేసింది. విద్యార్థులుగూడా అభ్యంతరం జెప్పలేదు.

రెండవ టరంకు చెల్లించవచ్చునని విద్యార్థులు తీర్మానించారు. కమిటీ అధిపతి శ్రీ పి.సి. సుబ్బారెడ్డిగారు టవున్‌హాల్‌లోని పరిస్థితిలో, కార్యదర్శి సుందరరామిరెడ్డిగారివి కలసుకోవడం, వారు కొంత కఠినంగా జవాబు చెప్పడంతో, సుబ్బారెడ్డిగారు వచ్చేవరకు ఆగకుండా, తక్కిన కమిటీ సభ్యులనుగూడా కలుసుకోకుండా, చివరకు కమిటీవారు ఆలోచించుటకు తగినంత వ్యవధి నివ్వకుండానే 1 తేది నుండి విద్యార్థులు కొందరపడి సమ్మె ప్రారంభించారు.

సుబ్బారెడ్డిగారు హైదరాబాదు నుండి వచ్చినతర్వాత విద్యార్థి ప్రతినిధులం వారిని కలసుకున్నామని, వారు కాలేజికి వస్తున్నారని —కొంత 12.వ పేజీలో

మలబద్ధకము మిమ్ము క్రుంగదీయు చున్నదా!
ఆరోగ్య లేహ్యము
(Registered)
మీరు ప్రతిదినము రాత్రి కొలది 'ఆరోగ్యలేహ్యము' సేవించిన ప్రాద్దుననే ఒక్కసారి సాఫీగా మలమును విసర్జింపజేయును. మలబద్ధకము, అతిఉష్ణము, పాలుమాలికను పోగొట్టి శరీరమునందు వుత్సాహమును కలుగజేయును. రక్తశుద్ధి, రక్తవృద్ధిపరచుచు మెదడును దేహమును బలపరచి ఆరోగ్యముగానుంచును. కడుపునొప్పులు, కీళ్లనొప్పులు మలేరియాచలిజ్వరాలకు దివ్యౌషధం - రుచి సువాసనకలిగియుండును.
ప్రతియింటు నుండదగిన సంజీవిని!
20 తులముల డబ్బీ 2-0-0 * శాంపిల్ డబ్బీ 0-6-0
అన్ని మందుల షాపులలో దొరకును.
బొటిలాకా ఫార్మసీ, సుబేదారుపేట-నెల్లూరు



తొలినాటి యుద్ధము

(గత సంచిక తరువాయి)

అంత శ్రీరాముఁడు రాజనీతిని దలంచి విభీషణు నభిప్రాయముగొని అంగదునిఁబిలిచి, "అంగదా! నీవు ధైర్యముతో లంకాపుర ప్రాకారముదాటి రావణుని సమక్షమునకుఁ బోయి నామాటలుగా నా రావణునితో నిట్లు తెలుపుము. "ఓరీ పాపాత్ముఁడా! బుద్ధిహీనుఁడా! నీ చావు మూడనున్నది. బ్రహ్మ వరమువలన నీవు మదగర్వితుఁడవై నిర్భయముగా దుష్కార్యముల చేయుచుంటివి. లోకమును నానావస్థలపాలు చేసి క్షమింపరాని అనేక పాపకార్యముల నిప్పటికి చాలఁజేసితివి. నీ గర్వమిప్పు డడఁగినది. నీ దుష్టశక్తి యిప్పుడు అంత్యము సమీపించినది. నేను ధనుర్బాణ ధరుఁడనై నీ లంకాపురద్వారమున సమరమునకై వేచియున్నాఁడను. లోకమున నిన్ను రూపుమట్టింప వలసిన సమయ మాసన్నమైనది. నీవు బహిరంగముగా వచ్చి నాతో యుద్ధముచేసి నాచే సమరమున వీరమరణ మొందితివేని నీ పాపములు కడుగఁబడి పరిశుద్ధుఁడవై స్వర్గలోకము పొందఁగలవు. రాక్షసాధమా! లేకున్న నీకు ప్రాణములందు తీపియున్నచేని మర్యాదగా సీతనుగొనివచ్చి నా కర్పించి శరణు వేఁడుము. అట్లైన నీవు ప్రాణములతో మాత్రము మిగులఁగలవు. ఏది ఏమైనను నీవింక లంకాధిపత్యమునకు తగవు. నిష్కంటకమైన లంకాపుర రాజ్యపాలనము విభీషణునిదే, ఇది నిక్కువము. విభీషణుఁడు లంకాధిపత్యమును వహించి తనప్రజల కాపాడుకోఁ గలవాఁడు; నీవు క్రూరుఁడవు; అధర్మపరుఁడవు. అన్యాయముచే రాజ్యపాలన చేయుచున్నాఁడవు. రాక్షసా! నా హితము లాలించి నా శరణు పొందవేని నీ కుత్తర క్రియలు సల్పువారుండరు కనుక నీ విప్పుడే నీ కపరక్రియలు జరిపించుకొనుము. నేను నిన్ను, నీ వంశమును సమూలముగా రూపుమాపెదను. చచ్చుటకుముందు లంకాపురి సంపదనంతయు కనివిని యొక్కపరి చూచుకొని నాతో పోరాటమునకు రమ్ము. మరణమున కాయత్తపడుము."

రామాజ్ఞను శిరసావహించి అంగదుఁడు స్వీయకాంతితో తేజరిల్లుచు తీవ్రన గగన మార్గమున ప్రవేశించి క్షణకాలములో లంకాపుర ప్రాకారమును దాఁటిపోయి మంత్రి సత్తములతో నాలోచనాపరుఁడై కూర్చుని యున్న రావణుని నిజమందిరమునొచ్చి రావణుని ఎదుట డిగ్గి వానితో శ్రీరాముని వర్తమాన మిట్లు తెలుపఁదొడఁగెను "సావధానముగా నాలకింపుము. రావణా! నేను శ్రీరాముని దూతగా వచ్చియున్నాను. నేను వాలి పుత్రుఁడను. అంగదుఁడను వాఁడను. నా పేరు నీవు వినియుండవచ్చును. రాఘవుఁడు నీతో తనమాటలుగా నిట్లు చెప్పిపంపెను. వినుము. "ఓ క్రూరాత్మా! నీ పాపములు పండినవి. నిన్ను నేను నీ పరిజన సమేతముగా చంపెదను. నీవు త్వరగా ముల్లోకముల [illegible] సుఖముగా నుండఁగలవు. కాని నీవు నగరు వెడలివచ్చి నాతో యుద్ధరంగమున వీరమరణమొంది పాపవిమోచనుఁడవై స్వర్గలోకమును పొందుము. లేదేని నీకు ప్రాణముల యందాశయుండిన మర్యాదగా సీతను గొనితెచ్చి నాకర్పించి నన్ను శరణు వేఁడుము. నీవు సమరమునకే సిద్ధపడిన ముందుగా నీ కుత్తరక్రియలు జరిపించుకొని మఱియు యుద్ధ భూమికి రమ్ము. వెనుక నీ కపరక్రియలు సేయువారుండరు. నిన్ను నీ వంశమును సమూలముగా రూపుమాపి లంకాధిపత్యము విభీషణుని కొసఁగెదను. కడపటిసారిగా నీ లంకా సంపదను కన్నులార చూచుకొని రమ్ము."

అంగదుఁడట్లు చెప్పుచుండఁగానే రావణునికి కోపము రేకెత్తి గొప్పమంటవలె విజృంభించఁగా ఎఱ్ఱని కన్నులతో చుఱచుఱ చూచుచు 'ఈ దుష్టాత్ముని కట్టుఁడు చంపుఁడు' అని బిగ్గఱగా నఱచెను. అంత నలుగురు రక్కసులు కటాలునవచ్చి అంగదుని పట్టుకొనఁగా తారాపుత్రుఁడు వారిని తన బాహువుల సందున బంధించి వారితోఁగూడ పైకెగిరి తన బాహువుల సడలింపఁగా నా రాక్షసులు గభాలున ఆకాశమునుండి నేలపైఁ గూలిరి. అంతటితో ఊరుకొనక అంగదుఁడు రావణాసురుని దివ్యసుందరాంతఃపుర శిఖరమును గాంచి దానిని తనశక్తికొలఁది తన్ని క్రిందికిఁద్రోసి నిజప్రతాపమును రక్కసులకు మచ్చుచూపించి కిలకిలారవముసేయుచు నొక్కయెగురులో శ్రీరాముని కడకువచ్చి చేరెను. అంగదుని వీరోచిత కార్యమును చూచి రాక్షసులెల్లరు భీతిల్లిరి; వానరులు సంతోషభరితులైరి. అంగదుఁడట్లు ప్రాసాద శిఖరమును విఱుచుటచే రావణుఁడు కడుంగడు కోపోద్దీపితుఁడయ్యెనుకాని కూలియున్న ఆ శిఖరమునుజూచి దీర్ఘమగు నిట్టూర్పువిడిచి దానిని కీడుగా భావించి చింతించెను. అంగదుఁడు తిరిగివచ్చినతోడనే శ్రీరాముఁడు వానరసైన్యమునకు లంకానగరము ముట్టడించుట కనుజ్ఞయిచ్చెను. వానరరాజాజ్ఞగొని సుషేణుఁడు వానరులందఱిని వెంటబెట్టుకొని లంకాపురి నాలుగుగవనులచుట్టు తిరుగుచుండెను. ఆ విధముగా నపారమైన వానర సేన లంకనలువైపుల ముట్టడింప కొందఱు రక్కసులు ఆశ్చర్యచకితులైరి; కొందఱు దిగులుపొందిరి; యుద్ధాపేక్షగల కొందఱు రక్కసులు ఉత్సాహవంతులైరి. రాక్షసులందఱు మారణాయుధములు దాల్చి ప్రళయకాల వాయువులు మాడ్కి తిరుగుచు లంకను రక్షించుచుండిరి.

అంత రాక్షసులు కొందఱు రాముని వానరసైన్యము పొర్లవచ్చిన గొప్పకడలివలె లంకానగరము ముట్టుముట్టడించియున్నదని రావణునకు తెలియఁగించిరి. రావణుఁడు కోపముతో తన ప్రాసాదసౌధముపైకెక్కి విజృంభించియున్న వానరసేన దృశ్యమును కన్నులార తిలకించెను. లంకాపుర ప్రదేశమంతయు వానరసేనచే మ్రింగఁబడినట్లు క్రమ్మఁబడి అన్నివైపులను వానరవీరులు గొప్ప వృక్షములను బండరాళ్లను ఆయుధములుగాఁ దాల్చియుండుట వాఁడు గాంచెను. అట్టి అఖండ వానరసైన్యము నెట్లు రూపుమట్టింపఁగలనా యని పెద్దయు ప్రొద్దు చింతించి రావణుఁడు మఱల మనసు దిటవుపఱచుకొనెను. అదియే సమయమున శ్రీరాముఁడు రక్కసులచే రక్షింపఁబడుచున్న లంకాపట్టణమును వీక్షించుచు దుఃఖితురాలైన సీతను తన మనోనేత్రములతో చూచుచు, "అకటా! ఈ లంకాపుర ప్రాకారములమధ్య నా సీత వ్యసనముచేఁగుందుచు, ఉపవాసముచే బక్కచిక్కి కటికనేలపై పరుండుచు కష్టపడుచున్నది." అని తలపోసి వానరసేనకు శత్రువధమున కానతిచ్చెను. 'వానరేంద్రునకు జయము' 'శ్రీరామ లక్ష్మణులకు విజయము', 'రక్కసుల వినాశనము' అని వానరులు బెట్టిదంపు సింహనాదములు గావించుచు నొక్కపెట్టున లంకానగరముపైకి దుమికిరి. అందుకొంతమంది వానరులు పెద్దపెద్ద బండరాళ్ళను లంకాపుర ప్రాకారము మీఁదికి నగరపు వెలుపలి ద్వారముల విడియఁ గొట్టుటకుఁ గుప్పించిరి. కొందఱు ప్రాకారముచుట్టు నీటితోనున్న అగడ్తలను మట్టిపోసియు, పర్వత శిలలను తృణకాష్ఠములను పడవేసియు నగడ్తలఁబూడ్చిరి. మిగిలిన వానరులందఱు క్రోధముతో పెకలించిన మహావృక్షములఁగొని రక్కసులపైకిఁగవిసిరి.

అంత రాక్షసేంద్రుఁడు రావణాసురుఁడు మిక్కిలి ఆగ్రహావేశుఁడై వెంటనే సకల సైన్యమును యుద్ధమునకు వెడల నాజ్ఞాపించెను.

రావణుని యాజ్ఞగొని రాక్షస వీరులందఱు భయంకర మృగేంద్ర నాదములు గావించుచు భేరీవాద్యముల మ్రోగించుచు శంఖముల నూఁదుచు గొప్పపెట్టున యుద్ధరంగమున కేతెంచిరి. వానరులు రాక్షసులు చేయుచున్న సింహనాదములు, భేరీ శంఖాది వాద్య ధ్వనులు భూమ్యాకాశముల ప్రతిధ్వనించుచుండెను. భయంకర రాక్షసులు శూలములు గండ్రగొడ్డళ్లు మొదలగు భయంకరాయుధములను గొని వానరుల దండుపై [illegible] మార్చుచుండిరి. వానరులు రాళ్ళతోను, చెట్లతోను తమ పిడికిళ్ళతోను మోదుచు తమ గోళ్ళతో గాయపఱచుచు వారి నెదుర్కొనుచుండిరి. అట్లు వానర రాక్షసులకు ఘోర యుద్ధము సంభవించెను. ఇరుపక్షముల వేలకొలంది సైనికులు నేలఁగూలిరి. యుద్ధభూమి అంతయు రక్తమయమై క్షతగాత్రులు హతులునైన సైనికులచే నిండియుండెను. అట్లు ఒండొరులనెదుర్కొనుచున్న యా రాక్షస వానరులతో వీరులకు ద్వంద్వయుద్ధము నడవసాగెను.

అంగదుఁడు ప్రతాపశాలియగు ఇంద్రజిత్తునితో ఈశ్వరుఁడు యమునితో తారసిల్లినట్లు పోరఁదొడఁగెను. విభీషణుని మంత్రియగు సంపాతి ప్రజంఘునితోను, హనుమంతుఁడు జంబుమాలితోను, విభీషణుఁడు మిత్రఘ్నునితోను, గజుఁడు తపనుఁడను రక్కసునితోను, నీలుఁడు నికుంభునితోను, సుగ్రీవుఁడు ప్రఘసునితోను, లక్ష్మణుఁడు విరూపాక్షునితోను ద్వంద్వ యుద్ధములఁ గలిపిరి. ఇవ్విధమున పెక్కండ్రు తక్కిన వానరుల అనేక రాక్షసులతో బహువిధముల ద్వంద్వయుద్ధము చేసిరి. ఆసమరసమయమున ఇంద్రజిత్తు దేవేంద్రుఁడు వజ్రాయుధముతో నముచిఁ గొట్టినట్లు శూరుఁడైన యంగదుని గదతో మోదెను. అంగదుఁ డలిగినవాఁడై ఇంద్రజిత్తు రథమును, గుఱ్ఱములను సారథితోఁ గూడ తుత్తునియలు చేసెను. ప్రజంఘుఁడు మూఁడుబాణములతో సంపాతినిఁ గొట్టఁగా సంపాతి యా రాక్షసుని వృక్షముచే మోది వధించెను. జంబుమాలి తన ఆయుధముతో హనుమంతుని బొమ్మఁ గొట్టెను. హనుమంతుఁడు మండిపడుచు జంబుమాలి యరదమెక్కి వానితోఁగూడ వాని రథమును నుగ్గుచేసెను. సుగ్రీవుఁడు ప్రఘసుని పొన్నచెట్టుతో మోది చావఁగొట్టెను. విద్యున్మాలి తన బంగరు ములుకుల బాణములతో సుషేణుని పదింపదిఁ గొట్టెను. అంత సుషేణుఁడు కట్టలిగి పెద్ద పర్వత శిఖరమును చేసి విద్యున్మాలి రథమును తుత్తునియలు చేసెను. విద్యున్మాలి రథమునుండి దుమికి గొప్ప గదను చేతఁబూని సుషేణుని వక్షఃస్థలమునఁ గొట్టెను. సుషేణుఁడంత పెద్ద బండరాయితో వాని బొమ్మనఁ గొట్టఁగా వాఁడు ఘల్లి నేలఁగూలెను. ఈ విధముగా శూరులగు వానర రాక్షస వీరులు పెక్కండ్రు ఒండొరులు ద్వంద్వ యుద్ధమును చేసి హతులైరి.

పగటి వేళంతయు వానర రాక్షస యుద్ధము ఘోరముజరిగెను. రాత్రివేళలోఁగూడ రాక్షసులు యుద్ధము మానలేదు. రాత్రి యుద్ధము మహాభయంకరముగా జరుగుచుండెను. యుద్ధభూమి అంతయు భీకరముగా నుండెను. నెత్తురు సెలయేఱులవగిది ప్రవహించుచుండెను. రాక్షసులు చీఁకటిలో చేఁజిక్కిన వానరులను భక్షించుచుండిరి. ఇరువైపులను గొప్పమారణ హోమము రేకెత్తి యనేకులు కూలిరి. ఇట్లుండ రక్కసులందఱు నొక్కపెట్టున బెట్టిదంపు బొబ్బరింతలఁ బెట్టుచు శరవర్షము గురిపించుచు శ్రీరాముని మీఁదికే దుమికిరి. అంత శ్రీరాముఁడు తన తీక్ష్ణబాణముల వేయఁగా ఎదుటనున్న రక్కసులు అగ్నిఁజొచ్చిన శలభములవగిది నశించిరి. కొందఱు రాక్షసవీరులు యుద్ధరంగమును వదిలి పాఱిపోయి ప్రాణముల దక్కించుకొనిరి. అంగదుఁడు సమరమున నింద్రజిత్తు నెదుర్కొని వాని రథసారథిని గుఱ్ఱములను చంపి రథమును నుగ్గుచేసెను. ఈ అద్భుత కృత్యమునుజూచి వానరవీరులు తమ యువరాజు ధైర్యసాహసముల కొనియాడుచు సంతోషాతిశయమున కేకలిడిరి. అంగదుని ప్రతాపము జూచి రామలక్ష్మణులు, విభీషణ సుగ్రీవులు శ్లాఘించిరి. ఇంద్రజిత్తు అంగదుని వలన సంగరమున నవమానింపఁబడి మహోగ్రుఁడై రథము నట విడిచి మాయాబలముచే నంతర్థాన మయ్యెను. అట్లదృశ్యుఁడైన రావణ పుత్రుఁడు దుష్టబుద్ధితో పరులకు పంచభూతములకు కన్పింపని మాయ నవలంబించి రామలక్ష్మణులపై నన్నిదిక్కులనుండి భయంకరమగు శరపుష్పవాన కురిపించుచుండెను. రామలక్ష్మణులకు ఇంద్రజిత్తు ఉనికి యెట్టు గోచరంబు కాలేదు. నల్లని రూపముగలిగిన ఇంద్రజిత్తప్పుడు కోపముతో రామలక్ష్మణులపై నాగమయ బాణములు పెక్కు ప్రయోగించెను. శరీరమునంతయు బిగఁబడి యున్న నాగపాశములచే రామలక్ష్మణులు కట్టువడి ఎట్టి చలనములేక యుద్ధరంగమునఁ బడిపోయిరి. అన్నదమ్ము లిరువురు ఒకరిముఖము ఒకరు చూచుకొనుచు ఏమి చేయఁజాలక యచ్చెరువొందిరి. శ్రీరాముఁడట్టి దుస్థితితో రణరంగమునఁ బడియుండుట జూచి లక్ష్మణుఁడు కడుశోకించెను. వీరశయనమునఁ బడియున్న రామలక్ష్మణుల దుర్భర దృశ్యమును జూచి వానరులు కడు దుఃఖముతో వారిచుట్టు మూఁగిరి.

—— (సశేషము)



- ఎందుకింకా మాయవేషాలు? మేకపోతు గాంభీర్యాలు?
- ఎవరెక్కడ పరీక్షజేసినా లోకానికి తెలుస్తుంది!
- ఆఫ్రికాలోని గినీప్రాంతం స్వరాజ్యం ప్రకటించుకున్నది

నెల్లూరుజిల్లాలో కాంగ్రెస్ పదయాత్ర





● నెల్లూరుజిల్లా కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ ఆనం సంజీవరెడ్డి, శ్రీ ఏనుగ పట్టాభి రామిరెడ్డి ప్రభృతులు ఆత్మకూరు, కోవూరు తాలూకాలలో పదయాత్రజేశారు. పై చిత్రంలో ఆత్మకూరు తాలూకా కామిరెడ్డిపాడు హరిజనవాడలో కాంగ్రెస్‌కార్యకర్తలు సంజీవరెడ్డి ప్రారంభోత్సవం జరిపినప్పటి చిత్రం.

● ఎడమవైపు చిత్రం:— పదయాత్ర బృందం కోవూరు తాలూకాయాత్ర పందర్భంలో కేసంటపాడు హరిజనవాడలో యిటీవల కమ్యూనిస్టుల దౌర్జన్యానికి గురైన హరిజనుడు వ్యర్థ బుజ్జయ్యను పరామర్శించారు. చిత్రంలో సంజీవరెడ్డి, పట్టాభ్యా, బుర్లా రంగారెడ్డి, పన్నపరెడ్డి చంద్రశేఖరరెడ్డి, కోదూరు శ్రీనివాసులురెడ్డి, శివారెడ్డి ప్రభృతులుగలరు.

గాంధిజయంతి మళ్ళీ జరిగింది. ప్రతి సంవత్సరం యిట్లా జరుగుతూనే వుంటుంది. రామనవమి, కృష్ణాష్టమివలెనే యిదికూడా ఒక పర్వసాధారణ పర్వంఅయిపోతుందా? ఎవరు చెప్పగలరు?

లేక బోల్షివిక్‌రష్యా టాల్‌స్టాయ్ మహాకీయుని స్మరించినట్లు, భావిభారతం గాంధిని స్మరిస్తుందా?

గాంధి ప్రబోధిత సర్వోదయం కొంత చర్చకువచ్చింది. వినోబా దానినిరచ్చకీడ్చేసాడు. కతిపయ మాసంగోలాలు సర్వోదయానికి మక్కెదురు తత్వాన్ని అనుసరించేవారు ఆతత్వాన్ని, వినోబాజీ పరికటనలను విపులంగా 'సాకల్యంగా' చర్చించివదిలిపారు. దానిని వారు ధూషించలేదు; దూషించే సాహసంకూడా చేయలేదు. తమ ఉద్యమ చరిత్రలో ప్రథమపర్యాయం కాస్తంత సభ్రమభావంతో వారు గాంధితత్వాన్ని, గాంధివాదుల కార్యక్రమాన్ని పరిశీలించారు. చివరకు, రాజనైతిక పమర దృక్పథం లేమివలన సర్వోదయం కుంటుపడినదని వారు తెలియజేశారు.

ఏతే రాజనీతి అనగా ఏమిటిది? లోకులకు సౌఖ్యాన్ని పనకూర్చే విధానమే రాజనీతి. అందువల్లనే 'నాది ప్రజల రాజనీతి, పార్టీ అధికారపు రాజనీతిగాదు' అని జయప్రకాశ్ చెల్లడిజేశాడు. అట్లయినపుడు, ప్రజలనీతికి భిన్నంగా అధికారపు నీతి ఎచ్చాళ్ళు నడుస్తుంది? మొదటిది వ్యాపించిన కొలదీ రెండవది దానివలన ప్రభావితమవుతూ వుంటుంది. రెండవది జబర్దస్తీగా మార్పు పనటకాయిస్తే కంటికే సంఘర్షణరాకమానదు. ఆ పర్యవసిత పమరంలో సత్యమే గెలుస్తుంది. కాని కథ యింత క్రమబద్ధంగా నడిచేనా? అది సంశయమే.

అందుచేత గాంధిబోధరొక్క ప్రభావం వుంటూనే వుంటుందిగాని ఒక మహత్తరమైన, పటిష్టమైన, బలీయమైన పంథాను రూపొందించుకుంటూ అది నడవదేమో!

గాంధి మహాత్ముని అక్షరాలా అనుసరించే శక్తి లోకానికి సంభవం కావడానికి చాలకాలం పట్టినా, యిప్పటి మన దేశపరిస్థితికైనా, ప్రపంచపరిస్థితికైనా సంకట నివారణ మార్గం గాంధికే సూచించినదేనని స్పష్టం.

భేదాభిప్రాయాలను వెలిబుచ్చే హక్కును, అధికారాన్ని విస్మరించకుండా, కలసి ప్రతిఘటించాడు గాంధి. చావో—బ్రతుకో అనే విషమస్థితిలోకి వచ్చిన లోకులకు చావు తప్పవలెనంటే కలిసి ప్రతిఘటించడం తప్పదు.

ఎందుకింకామీకీ మాయవేషాలు, మేకపోతు గాంభీర్యాలు?

చింతచచ్చినా పులుపు చావలేదు. ఎన్నాళ్ళింకా ఇట్లా ఈ బాధకు ప్రపంచంలోను గావలసివచ్చి?

రాగద్వేషాలం పెంచుకుని ప్రపంచీకులిక బాగుపడలేరు. వాటిని అదుపులో వుంచుకుని దూరదృష్టిలో ప్రవర్తిస్తే అంతానుభవజ్ఞులవుతారు.

♦ ♦ ♦

రాజేంద్రబాబు జపాన్ వెళ్ళిరావడము కేవలం లాంఛనప్రాయంకాదు. ఇండియావల్ల కాము, కవల్ల ఇండియా లాభించాండే అవకాశాలు చాలాగలవు. జపాన్ విజృంభణకు (చైనాపుణ్యమాయని) నేడు అమెరికా ప్రోత్సహించక తప్పదు. దీనివల్ల మన ప్రణాళికకు కొంత సాయం చేకూరవచ్చును.

♦ ♦ ♦

రష్యా మళ్ళీ అణ్వస్త్ర పాటవపరీక్షలను ఆరంభించిందని లోకం కనిపెట్టింది. రష్యా కూడా దానిని అంగీకరించింది. ఇతరులు ఆపితే తానాపుతానన్నది. వారాపనపుడు తానూ మొదలుపెడుతున్నది. దీనివల్ల ప్రస్తుతము నడిచే అణ్వస్త్రపాటవ పరీక్షల వాసే నర్వలలో పెద్ద భేదం ఏమీ వుండబోదు. ఒకరొక్కరు విశ్వసించనంతవరకు, కాసే పు ఒకరు పరీక్షనాపుతానంటే లక్ష్యపెట్టేదెవరు? కాని, పరీక్ష ఎవరు ఎక్కడజేసినా వెంటనే అది లోకానికి తెలుస్తుందని తేలింది. యిది కొంతమేలు.

♦ ♦ ♦

స్వేచ్ఛించిసామ్రాజ్యంనుంచి సీక్రోల గినీ ప్రాంతం (పశ్చిమ ఆఫ్రికాలో ఉనికి) స్వరాజ్యం ప్రకటించుకున్నది. ఘన రాజ్యం. లైబీరియా రాజ్యం (ఇవి పశ్చిమాఫ్రికాలోవి) గినీ స్వరాజ్యాన్ని గుర్తించినవి. ఫ్రాన్సు వూర్కించి గినీతో మైత్రితో వుంటుందా శీఘ్రమే చూస్తాం దీని స్వరాజ్యమెట్లా సాగుతుందో చూద్దామని ఊపేక్ష వహిస్తుందా?


ఇక ఆస్ట్రేరియాలో దీగాలే విజయం సాధించాడు. ఆ ప్రాంతపు ఆదివాసులు సంపూర్ణ స్వరాజ్యం వాంఛిస్తూ కొయిలోలో కమిటీ జేసినా, ఆ ప్రాంతములోని జనం స్వేచ్ఛించి రాజ్యంలో వుంటూ సౌఖ్యం అనుభవించవచనని కోరుతున్నారు. ఇక వీరకెంతటి సౌఖ్యాన్ని స్వేచ్ఛించిరాజ్యం దక్కుదల చేస్తుందో చూడవలసియున్నది.

♦ ♦ ♦

మొరార్జీభాయ్ అప్పో—సొప్పో మనకు పాశ్చాత్య ప్రపంచం ఇచ్చేటట్లు ఒప్పందాలు జేసుకొనివచ్చాడు. కేవలం నిష్కామకర్మిష్ఠుడై లోకంలో ఎవరు కూర్చున్నారుగనుక మనం విరాళాలకోసం అర్థించడం? పరాలనికి ఋణమిచ్చి, దీర్ఘ వాయిదాలమీద వసూలు జేసుకుంటే, విరాళాలకేకం యిచ్చినంత పుణ్యం దక్కుతుంది. మన విదేశాంగనీతికి సంబంధించిన పాలసీపేచీ లేకుండా పాశ్చాత్యుల పాయపద బలమనుకుంటే మనకు కొంత పాయం వచ్చేమాట నిజం.

———

దొంగతనము - అగ్నిప్రమాదముల నుండి



మీ అమూల్యమైన ఆభరణములు, కాగితములు మున్నగునవి కాపాడుకొనుటకు 30 సంవత్సరముల నుండి అంధ్రదేశమునందు ప్రఖ్యాతిగాంచిన

'అల్లూరాం'

యినుపపెట్టెలు ఉత్తమమైన సాధనము.

*

సందర్శించండి:-

అల్లూరాం అండ్ కో.,

హెడాఫీసు: 9/236, వెంకటేశ్వరపేట, విజయవాడ-1.

బ్రాంచి: 2/150, బ్రాడ్‌పేట, గుంటూరు-1.

నెల్లూరులో యేజంట్లు కావాలి.

జమీన్‌రైతు

శ్రీ విలంబి, భాద్రపద బహుళ ద్వాదశి
18 ఆశ్వీజం, 1880. (10–10–1958)

వార్తలు-వ్యాఖ్యలు

పాకిస్థాన్

పాకిస్థాన్‌లో పౌరపాలన అంతమైంది; మిలిటరీ పెత్తనం ప్రవేశపెట్టబడింది.

కిరీటాలను మార్చే రాజకీయవేత్త ప్రెసిడెంటు మీర్జా పాకిస్థాన్ మంత్రివర్గాన్ని రద్దు చేశారు; రాష్ట్ర శాసనసభలను, మంత్రివర్గాలను బర్తరఫ్ చేశారు; రాజ్యాంగాన్ని భూస్థాపితం చేశారు; పాకిస్థాన్ పాలనాబాధ్యతను సర్వసైన్యాధ్యక్షున కప్పగించారు; తాను మాత్రం సైన్యరక్షణలో అధ్యక్షపదవిలో అట్లనే వున్నారు!

పాకిస్థాన్ అవతరణ నాటినుండే ఏడు నిమిది మంత్రివర్గాలు మారినవిగాని, ఏ ప్రభుత్వానికీ సుస్థిరత చిక్కలేదు. ఏ క్షణంలో ఎవరు గద్దె ఎక్కుతారో - ఎవరు గెంటబడుతారో తెలియని స్థితిలో పాకిస్థాన్ రాజకీయాలు నడుస్తున్నవి. పాకిస్థాన్ నిర్మాతలని చెప్పదగిన జిన్నా, లియాకత్ ఆలీఖానుల తర్వాత, పాకిస్థాన్ దిక్కులేనిదయింది! ఒకసారి మొన్న పతనమైన ఫిరోజ్‌ఖాన్ నూన్ మంత్రివర్గంలో చేరి వారంరోజులు ముందే తొలగిన అవామీలీగ్ నేటి పాకిస్థాన్ మిలిటరీ పాలనకు ప్రత్యక్షంగా కనిపిస్తున్న కారణమైనా, అది నిమిత్తమాత్రమనే చెప్పవలసివుంటుంది. పాకిస్థాన్ రాజకీయ నాయకుల స్వార్థం దేశాన్ని తెగనమ్మే స్థితికివచ్చింది; అధికార్లలో అవినీతి హెచ్చింది, జీవితావసర వస్తువులవిషయంలో వర్తకుల దురాశ మిన్నంటింది – పాకిస్థాన్ ప్రజాజీవితమే దుర్భరమై, అరాజక అయోమయావస్థలో పడిపోయింది. ఈపరిస్థితులు మరి కొంతకాలం కొనసాగితే వూహింపని పరిణామాలు సంభవించి వుండేవేమో! అందువల్లనే నూన్ మంత్రివర్గ ప్రతిష్టంభనను ఆధారంగా చేసుకొని, ప్రెసిడెంటు మీర్జా, దేశాన్ని మిలిటరీకి అప్పగించాడు.

ఈ సైన్యపాలన పాకిస్థాన్ కలుషిత రాజకీయాలను ఎంతవరకు క్షాళనంగావించగలదో ఏమోగాని, ఆ దేశంలో ప్రజాస్వామ్యానికి తావులేదనిమాత్రం స్పష్టమైంది. నూన్ మంత్రివర్గం తలపెట్టివుండిన ఎన్నికలు యిక జరుగబోవు. రాబోవు రాజ్యాంగస్వరూపం ఏవిధంగా వుండబోతుందో వూహించలేము. కాని అది నిరంకుశత్వమార్గంలో వుంటే ఆశ్చర్యపడవలసిన అవసరముండదు.

పాకిస్థాన్‌లోని యీ అనిశ్చిత, స్వార్థ రాజకీయాలు, క్షణికాలపు మంత్రివర్గాలు- భారత పాకిస్థాన్‌లమధ్యవున్న సమస్యల పరిష్కారానికి తీవ్ర ప్రతిబంధకంగా వుంటుండినవి. క్రొత్తగా వెలసిన యీ మిలిటరీ ప్రభుత్వం యీ సమస్యల విషయంలో ఏ విధానాన్ని అనుసరించగలదో, వీటి పరిష్కారానికి ఎంతవరకు దోహదమివ్వగలదో చూడవలసియున్నది.

మూడు మాసాలలో మూడు ఆసియా రాజ్యాలలో– ఇరాక్, బర్మా, పాకిస్థాన్‌లలో– మిలిటరీ పెత్తనం నెలకొన్నది. కాలగర్భంలో ప్రస్తుత యిలాంటి రాజకీయ పరిణామాలు ఏమున్నవో?

ప్రపంచ ఆర్థిక సంస్థలు

65 దేశాలనుండి వేయిమందికిపైగా బ్యాంకర్లు, వర్తక వాణిజ్య నిపుణులు, ఆర్థికశాస్త్రవేత్తల రాకతో, వారు పాల్గొనుచున్న ప్రపంచ ఆర్థికసంస్థలు – ప్రపంచబ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్యనిధి అంతర్జాతీయ పెట్టుబడి కార్పొరేషనుల సమావేశాలతో ఈవారం భారత రాజధాని ఢిల్లీ నగరం, సందడితో, వుత్సాహోత్సాహాలతో శోభిల్లుతున్నది. 12 సంవత్సరాలుగా, వివిధ దేశాల ద్రవ్యముల మారకపు విలువలను స్థిరపరచడానికేమి, బడుగుదేశాల ఆర్థిక పారిశ్రామికాభివృద్ధికి సహాయపడడానికి, అంతర్జాతీయ వ్యాపారాన్ని ప్రోత్సహించడానికీ పైన పేర్కొన్న సంస్థలు కృషిచేస్తున్నవి. ప్రపంచ శాంతి సాధనకు రాజకీయంగా అంతర్జాతీయ సంస్థలు సాధించలేని విజయాన్ని, యీ సంస్థలు ఆర్థిక రంగంలో అనేక విజయాలను సాధించినవి. ద్వితీయ ప్రపంచ సంగ్రామానంతరం ఏర్పడ్డ ఆర్థిక సంక్షోభాన్ని నివారించినవి. మొదట ఆసియా వగైరా బడుగుదేశాల విషయంలో యీ సంస్థలు ఎక్కువ శ్రద్ధ కనుబరచకపోయినా, యిటీవల రెండు మూడు సంవత్సరాలుగా ఆసియా రాజ్యాలకు బాగా సహాయపడినవని అంగీకరించక తప్పదు. ప్రపంచబ్యాంకునుండి ఎక్కువ ఋణాలు తీసుకున్న అగ్రతాంబూలం యిండియాదే. ప్రపంచ ఆర్థిక సంస్థల సమావేశాలు యీసారి ఆసియాలోనే జరుగుతున్నందువల్ల మున్ముందు అవి ఆసియాదేశాలపట్ల శ్రద్ధవహించగలవని ఆశించవచ్చును. ఈ సమావేశాలను ప్రారంభిస్తూ, వెనుకబడిన ఆసియా ఆఫ్రికాఖండాల రాజ్యాలకు, పాశ్చాత్యరాజ్యాలు సహాయం చేయాలని ప్రధాని నెహ్రూ చేసిన విజ్ఞప్తిని పశ్చిమరాజ్యాల ప్రతినిధులు సానుభూతితో పరిశీలించవలసివుంది. బడుగుదేశాలకు యిచ్చే సహాయంకూడ, పాతబాకీలక్రింద జమకట్టుకోవడానికి, తమనుండి దిగుమతి చేసుకొనే సరకులవెల చెల్లించేందుకు కాకుండా, ఎట్టి షరతులులేకుండా ఆ దేశాల పారిశ్రామికాభివృద్ధికి యిచ్చినప్పుడే, ఆ సహాయం సత్ఫలితాలనిస్తుంది.

కాశీవిశ్వవిద్యాలయం

ఇండియాలో పేరుప్రఖ్యాతులు వడసిన కాశీ హిందూవిశ్వవిద్యాలయం మూసివేయబడడం విచారకరమే అయినా, విశ్వవిద్యాలయాధికారులకు అంతకన్న గత్యంతరం కనుపించనందువల్లనే యీ నిర్ణయానికి వచ్చారు. గత ఆరువారాలుగా విద్యార్థులు క్రమశిక్షణ లేకుండా వ్యవహరిస్తూ, శాసనోల్లంఘనం చేస్తున్న కారణంగా కాశీవిశ్వవిద్యాలయాన్ని మూసివేయక తప్పిందికాదు. 1916-లో యీ విశ్వవిద్యాలయం స్థాపింపబడిన తర్వాత, మూసివేయబడటం ఇది రెండవసారి. 1942-లో మహోన్నత ఆశయం కోసం, స్వాతంత్ర్య సమరకాలంలో పరదేశ ప్రభుత్వ దమననీతికి నిరసనగా, మొదటిసారి యీ యూనివర్సిటీ మూసివేయబడింది. కొంతకాలంగా బెనారస్ యూనివర్సిటీ వ్యవహారాలు వివదించినవి. యూనివర్సిటీలో శాంతిభద్రతలు నశించినవి. కమ్యూనిస్టు తదితర రాజకీయ ప్రతిపక్షాలు, విద్యార్థుల అసంతృప్తిని అవకాశంగా తీసుకొని, యూనివర్సిటీలో అరాజక పరిస్థితులను కల్పించారు. ఈ పరిస్థితులను చక్కబరచడానికి బెనారస్ యూనివర్సిటీ చట్టమునే ప్రభుత్వం సవరించింది. వైస్‌ఛాన్సలర్‌ను అవమానిస్తూ, ప్రొవైస్ ఛాన్సలర్ యిల్లును చుట్టుముట్టుతూ, విశ్వవిద్యాలయం శాంతిభద్రతలను భంగపరుస్తూ, రిజిస్ట్రారును బెదిరిస్తూ విద్యార్థులు రౌడీచర్యలకు గడంగుతుంటే విశ్వవిద్యాలయం పనిచేయడం దుస్తరమైన విషయం. పోలీసుసహాయముతో విశ్వవిద్యాలయాన్ని నిర్వహించడం యిష్టంలేనందువల్లనే, విశ్వవిద్యాలయాన్ని మూసివేశారు. మదనమోహనమాలవ్యా సేవాత్యాగాలతో విలసిల్లిన కాశీ హిందూ విశ్వవిద్యాలయంలో యీలాంటి విషపూరిత వాతావరణం ఏర్పడడం భారతజాతి కంతటికీ అవమానకరమైన విషయం.

కమ్యూనిస్టు పార్టీ

ఈ వారం మద్రాసులో జరుగుతున్న భారతకమ్యూనిస్టుపార్టీ జాతీయసమితి సమావేశాలు, రాజకీయాలంటే ఆసక్తిగలవారందరూ, శ్రద్ధగా గమనించదగినవి. అమృతసర్‌లో సోషలిజం స్థాపనకు శాంతియుత మార్గాలను అనుసరించాలని కమ్యూనిస్టుపార్టీ నిర్ణయించిన విధానాన్ని తిరిగి మార్చడానికి ప్రయత్నం జరుగుతుందనే వూహాగానం రాజకీయవర్గాలలో వున్నప్పటికీ, యిప్పటికీ పార్టీ జాతీయసమితిలోను, కేంద్రకార్యవర్గంలోను పార్టీ ప్రధాన కార్యదర్శి అజయఘోష్‌కే మెజారిటీ వున్నందున, ప్రస్తుత విధానాన్నే కమ్యూనిస్టుపార్టీ కొంతకాలం కొనసాగించగలదని స్పష్టమౌతున్నది. ఇటీవల కేరళ కమ్యూనిస్టు ప్రభుత్వంపట్ల కాంగ్రెసు నాయకులు, ప్రధాని నెహ్రూ కటువుగా వ్యవహరించిన తర్వాత, భారత కమ్యూనిస్టుల విధానంలోకూడ కొద్దిమార్పు వచ్చిందని చెప్పక తప్పదు. ఇటీవల జరిగిన ఆహారోద్యమాలు, సమ్మెలు, నిరాహార దీక్షలలో కమ్యూనిస్టులు ప్రధానభూమికను వహించారు. నేటి కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గం తీర్మానములేవీ, పంచవర్ష ప్రణాళిక విజయానికి భారత ప్రభుత్వం విదేశాలిచ్చే ఋణాలపైగాక మనదేశ ప్రజలపైనే ఆధారపడాలని పార్టీ కార్యదర్శుల్లో ఒకరైన శ్రీ పి. సి. జోషి చేసిన మద్రాసు ప్రసంగమేమి, అమెరికా ఆర్థికసహాయం మనదేశ స్వాతంత్ర్యానికి, రాజకీయాల కాగలదన్న క్రొత్తప్రచారమేమి, భారత కమ్యూనిస్టుపార్టీ మితవాద దృక్పథంనుండి అతివాద దృక్పథానికి మరలిందనీ, కాంగ్రెసు ప్రభుత్వాలపట్ల తీవ్రమైన వైఖరిని అవలంబించబోతున్నదని స్పష్టంచేస్తున్నవి. కమ్యూనిస్టుపార్టీ లేనిచోటులలో యిండియాలో ప్రజాస్వామ్యం భగ్నం కావడమే ప్రధానంగా కన్పిస్తున్నదేగాని, ప్రజాక్షేమం యిసుమంతైనా కానరాదు. నిజంగా అమృతసర్ తీర్మానానికి కమ్యూనిస్టులు కట్టుబడివుంటే, ప్రజలలో లేనిపోని ఆశలు రేకెత్తించి, వారిని తప్పుతోవపట్టించకుండా, దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థాపన కృషిలో ప్రభుత్వంతో సహకరించడం, వారి ప్రధాన కర్తవ్యంగా భావించవలెను.

పొదుపు సూచనలు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొన్ని నెలల క్రిందట, ప్రభుత్వ వ్యయంలోని దుబారా తగ్గించి పొదుపునుపరించుటకు వలయు సూచనలు చేయుటకై నియమింపబడిన కమిటీ ప్రభుత్వోద్యోగాలను తగ్గించాలని చేసిన సిఫార్సు క్రొత్తదేమీ కాదు. 400 మంది వుద్యోగాలను రద్దుచేయాలన్నారు. సెక్రిటేరియట్‌లో రద్దయ్యే వుద్యోగాల్లో 128 మంది గుమస్తాలు టైపిస్టులు, 49 మంది చప్రాసీలు జవాన్లు కలరు. కాని 1956 నవంబరు 1 తేదికి ముందు సర్వీసులోవుండిన వుద్యోగులను తొలగించకూడదని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించడం హర్షించదగిన విషయం. కొందరి వుద్యోగాలను వూడదీసి వారిని యింటికిపంపడం సమంజసంకాదు. ప్రతియొక్కరికి పని చూపించడం ప్రభుత్వ కర్తవ్యము, శ్రేయోరాజ్య ధర్మం. కావున సెక్రిటేరియట్‌లో కొందరి వుద్యోగాలను రద్దుచేయవలసివస్తే, వారికి ప్రభుత్వంలోని వివిధశాఖల్లో తగిన వుద్యోగాలు చూపించడం అవసరం. 1956 నవంబరు 1తేది తర్వాత ప్రభుత్వంలో చేరిన వుద్యోగుల విషయంకూడ ప్రభుత్వం సానుభూతితో పరిశీలించవలసివుంది.

హోటల్ - న్యూ ఇండియా

నిడుబ్రోలు సెంటరులో బ్రాహ్మణ కాఫీహోటలు

పరిశుభ్రమైన వెన్న కాచిన నెతితో తయారైన పదార్థములు - టీపార్టీలకు మా సప్లయిర్సుచే సర్వుచేయించగలం - ఒకసారి ఆర్డరుచేసిన మీకె తెలియగలదు.

—ప్రొప్రైటరు:- ఇనగంటి గురుప్రసాద్

పండిత డి. గోపాలాచార్యులవారి



ఆయుర్వేదాశ్రమం ప్రైవేటులిమిటెడ్, మద్రాసు-17.

పల్లెలు

- కాదలూరు, సూరాయపాళెం ఎన్నికలు
- బుచ్చి కావలి కోవూరు హిందీ మండలులు
- కురిచేడు రైల్వేస్టేషన్ అభివృద్ధి
- ముంగలదొరువు గ్రామసహాయకుల శిబిరం

కాదలూరు పంచాయితీ

నాయుడుపేట తాలూకా కాదలూరు పంచాయితీకి 3 తేది జరిగిన ఎన్నికలలో, రైతు సంఘానికి చెందిన 6మంది సభ్యులు ఎన్నుకోబడ్డారు. వీరందరూ కాంగ్రెసేతరులు. తాలూకా కాంగ్రెస్ కార్యదర్శి స్వగ్రామంలోనే కాంగ్రెసుకు చెందిన వారందరూ ఓడిపోవడం విచారకరం. బహుశా ఈవ్యతిరేకత కాంగ్రెస్ మీదకాకుండా కార్యదర్శిగారి మీద వ్యక్తిగతమైనదిగా వుంటుందేమో!

—గ్రామస్థుడు.

* * *

వింజమూరు దుర్భిక్షం

వేసిన పైర్లు, నార్లు ఎండిపోతున్నవి. బావులలో కూడా నీరు చాలినంతలేదు. కొన్ని గ్రామాలలో త్రాగుటకుగూడా నీరు లేక చాలకష్టముగనున్నది. తాలూకాలో పెద్దదైన వింజమూరునుండి 60 కుటుంబముల వారు నెల్లూరు, బెజవాడ, చింతలపూడి వగైరాచోట్లకు వలసపోయారు. యింకా కొన్ని కుటుంబములు పోనున్నవి. ఈగ్రామంలోనే పరిస్థితులు యింత దుర్భరంగావుంటే, యిక తాలూకా విషయం చెప్పబనిలేదు. తాలూకా దుస్థితినిగూర్చి రివిన్యూమంత్రి గారికి, కలెక్టరుగారికి నివేదించాము. కనుక రిలీఫ్‌పనులు, పేదలకు పనులు కల్పించవలసిందిగా కోరుతున్నాము.

—గణపం రాజారాంరెడ్డి.

* * *

హిందీ ప్రేమికామండలులు

కావలి:— పైమండలి ఆధ్వర్యమున ఉచిత హిందీ తరగతులకు బాపూజీ జన్మదినోత్సవం నాడు గౌతమీకోకిల శ్రీ వేదుల సత్యనారాయణశాస్త్రిగారు ప్రారంభోత్సవం గావించారు. హైస్కూలు హెడ్మాస్టరు శ్రీ కానుకోల రామస్వామిరావుగారు అధ్యక్షతవహించారు. మండలి అధ్యక్షులు శ్రీ శ్రీరాం వెంకటభుజంగరాయశర్మగారు హిందీభాష ఆవశ్యకతనుగూర్చి ముచ్చటించారు, జాతీయ భాషకు హిందీయే తగియున్నదని, ప్రతి ఒక్కరూ హిందీని అభ్యసించవలెనని వుపన్యాసకు లుద్బోధించిరి. శ్రీయుతులు టి.సుబ్బయ్య, పి. వెంకటరత్నంగారలుగూడా మాట్లాడారు. శ్రీ టి. వి. కృష్ణశర్మగారు వందన సమర్పణంతోపాటు, మండలికి అర్థికంగా సహాయపడినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞత తెలియజేశారు.

* * *

బుచ్చిరెడ్డిపాళెం:— హిందీప్రచారానికి ప్రేమికామండలికి విశేష ఆర్థికసహాయ మొసగిన సందర్భంలో, పై ప్రణాళిక ప్రారంభోత్సవం గాంధీజీ జయంతిరోజు జయప్రదంగా జరిగింది. పుదయం పుత్సవము, సాయంకాలం డాక్టరు ఎన్. చంద్రశేఖరరెడ్డిగారి అధ్యక్షతన సభజరిగినది. ప్రణాళిక ప్రారంభోత్సవం శ్రీ కె. వీరరాజుగారిచే జరుపబడింది. శ్రీయుతులు కుదుముల వెంకటరమణయ్య, స్వామి ఆశేషానందులు, విద్వాన్ రామిరెడ్డి నారాయణరెడ్డిగారలు ఉపన్యసించిరి. పి. వి. యస్. సుబ్రహ్మణ్యం గారు వచ్చినవారికి ధన్యవాదములు చెప్పారు. రాత్రి వున్నత పాఠశాల భవనమున, విద్యాసదనమున, కాశీపాళెములలో హిందీ తరగతులు ప్రారంభింపబడెను.

* * *

కోవూరు:— కోవూరులోగూడా 2 తేది ప్రారంభోత్సవం జరిగింది. హైస్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ గుజ్జం రాధాకృష్ణయ్యగారు అధ్యక్షతవహించారు. శ్రీ కె. గోపాలకృష్ణమాచార్యులుగారు వుపన్యసించారు.

* * *

పెదచెల్లోపల్లి క్రీడలు

కనిగిరి తాలూకాలోని యీ గ్రామ ప్రాథమికపాఠశాల క్రీడోత్సవకార్యక్రమాలు గత 27 తేది జిల్లాబోర్డు పి.ఎ. శ్రీ కే. జనార్ధనరావుగారి అధ్యక్షతన జరిగినవి. డిస్ట్రిక్ట్ యిన్‌స్పెక్టరు వి. రామసుబ్బయ్య, వి. కామేశ్వరరావుగారలు వుపన్యసించారు. ఆటలపోటీలను టి. మహానంద, ఏ. కృష్ణమూర్తిగారలు నిర్వహించారు. రాత్రి కనిగిరి బాలికలచే నృత్యము, వుపాధ్యాయులచే వినోద వేషధారణ ప్రదర్శింపబడినవి.

— యం. రామయ్య.

* * *

ఆత్మకూరు లైబ్రెరీ

అందరికి అందుబాటులోలేదని, యిల్లు సౌకర్యంగాలేదని మరేమైనా ఆక్షేపణలతో ఒక గోపాలు ఫిర్యాదుచేస్తున్నాడు. ఆ తాలూకానుండివచ్చిన గ్రంథాలయ ప్రతినిధి ఎవరో యీ విషయం విచారించవలసిందిగా కోరుతున్నాము.

* * *

కమ్మవారిపాళెం హరిజనోత్సవం

గత 30 తేది కావలి డిప్యూటీకలెక్టరు శ్రీ పి. నారాయణమూర్తిగారి అధ్యక్షతన హరిజనోత్సవం జరిగింది. శ్రీయుతులు యస్. యస్. రామానుజం (బి. డి. ఓ.—ఉదయగిరి), వి. రాధాకృష్ణమూర్తి, శ్రీమతి యం. సువార్తగారలు వుపన్యసించారు. హరిజనవాడలో వనమహోత్సవంగూడా జరిగింది. శుభ్రంగా వున్న గృహాలకు, ఆరోగ్యంగావున్న బిడ్డలకు నారాయణమూర్తిగారు బహుమతులు పంచారు.

—పి. వి.

స్వంతవూరులేని ముఖ్యమంత్రి!

మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కైలాస్‌నాథ్ కట్జూగారికి పాపం స్వంతవూరంటూ లేకపోవడం ఆశ్చర్యకరమైన విషయం. వారు పుట్టింది కాశ్మీరులో; పెరిగి పెద్దవాడైంది పంజాబులో; న్యాయవాదవృత్తి జేసింది ఉత్తరప్రదేశ్‌లో. దేశంలో ప్రముఖ కాంగ్రెస్ నాయకుల్లో ఒకరుగా, శ్రీ కట్జూ కేంద్ర హోంశాఖామంత్రిగా ఢిల్లీ కొంతకాలం గడిపారు. ప్రస్తుతం మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రిగా వుంటూ, ఒరిస్సాలో స్వంతయిల్లు నిర్మించుకుంటున్నారట.

భారత జాతిసైక్యతకు లాక్షణంగా శ్రీ కట్జూగారినే పేర్కొనవలసి వుంటుంది.

* * *

సూరాయపాళెం పంచాయితీ

గత 25 తేది మా గ్రామపంచాయితీకి జరిగిన ఎన్నికలలో, శ్రీయుతులు వి. కృష్ణారెడ్డి, నోటి రమణారెడ్డి, నందూరు అంకిరెడ్డి, ఎగ్గళం వెంకటేశమయ్య, వుర్తా పెంచలయ్య, కొండా వెంకటయ్యగారలు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. అధ్యక్షపదవి కృష్ణారెడ్డి, వెంకటేశమయ్యలలో ఎవరిని వరిస్తుందో చూడవలసి వున్నది.

—గ్రామస్థుడు.

* * *

అలగానిపాడు సంఘము

2 తేది జరిగిన సమావేశంలో యీ క్రింది వారితో రైతుకూలీ పామరస్య సంఘము

—తరువ 9-వ పేజీలో

గాంధీజీ జయంతి సభలు: కాంగ్రెస్ పదయాత్రలు

ఏ.సి., లత్సయ్య పదయాత్ర

శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి, శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డిగారలు, యీ నెల 2 తేది గాంధీ జయంత్యుత్సవ సందర్భమున, ఇంకొల్లు మండలకాంగ్రెసుఆధ్వర్యమున, గుంటూరుజిల్లాలోని నూతలపాడు, పావులూరు, ఇంకొల్లు, పూసపాడు, దగ్గుపాడు గ్రామాలలో, ప్రదేశకాంగ్రెసు నిర్దేశించిన పదయాత్రచేసి, బహిరంగసభలలో వుపన్యసించారు. ఈ కార్యక్రమంలో చీరాల మండలకాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పులకం రాజగోపాలరెడ్డి, తదితర కాంగ్రెసు కార్యకర్తలు శ్రీ యార్లగడ్డ రామనాధబాబు, శ్రీయుతులు పేర్ని సుబ్బారావు, యజ్జం వెంకటరెడ్డి, సయ్యద్ ఇబ్రహీం సాహెబ్, చుండి రామమూర్తి, గోరంట్ల లింగయ్యచౌదరి, స్వర్ణ రామకృష్ణయ్యగారలు పాల్గొన్నారు.

మొదట నూతలపాడు గ్రామం ప్రవేశించి, గాంధీచిత్రపట వుత్సవంలో పాల్గొని, బహిరంగసభలో శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి, శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డిగారలు వుపన్యసించి గాంధీజీ ఆశయాలను వివరించారు. తర్వాత పావులూరు గ్రామంవెళ్ళారు. అక్కడ పంచాయితీ ప్రెసిడెంటు శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డిగారు ప్రారంభిస్తూ వైద్యసౌకర్యావసరము లను గురించి ప్రసంగించారు. ఇంకొల్లు గ్రామంలో జరిగినసభలో శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి ప్రభుత్వ స్థానికాభివృద్ధి కృషినిగురించి వుపన్యసించారు. పూసపాడుగ్రామంలో శ్రీ నల్లమోతు వెంకటసుబ్బారావు అధ్యక్షతన జరిగిన గొప్పబహిరంగసభలో శ్రీ ఏ.సి. రెడ్డి, ఆర్. యల్. రెడ్డి, రామనాధబాబు ప్రభృతులు గాంధీ ఆశయాలను వివరించారు. ఇద్దట దగ్గుపాడులో ప్రవేశించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును సందర్శించారు. బహిరంగసభలో శ్రీ ఏ. సి., ఆర్. యల్. రెడ్డి, రామనాధబాబుగార లుపన్యసించారు.

పై గ్రామాలన్నింటిలోను నాయకులకు ప్రజలు ఉత్సాహాతిశయాలతో బ్రహ్మాండమైన స్వాగతమిచ్చారు.

—పి. సుబ్బారావు

—తరువ 10 పేజీలో

పిల్లల లివరు, ప్లీహా వ్యాధులకు

జమ్మి వారి 'లివర్ క్యూర్'

మా ఖాతాదారుల సౌకర్యానికి, లాభానికి యీ దిగువ కనుపరచిన ప్రదేశాలలో ప్రతిమాసం నిర్ణీత తేదీలలో, సలహాలు పొందుటకు మా డాక్టరు అందుబాటులో వుందును.

గమనిక:- ప్రతి ప్రదేశములో సలహా - ఉదయం 9 గంటలనుండి 11 గంటలవరకు, సాయంత్రము 3 గంటలనుండి 5 గంటలవరకు.

ప్రదేశము :	తేది :	అడ్రసు :
నెల్లూరు	6 ఉదయం	అజంతా హోటల్ - ట్రంకురోడ్డు.
సికింద్రాబాద్ Dn.	8 ,,	తాజ్ మహల్ హోటల్ - సరోజనీదేవిరోడ్డు.
హైద్రాబాద్ Dn.	9 ,,	తాజ్ మహల్ హోటల్ - కింగ్ కోటిరోడ్డు.
తెనాలి	12 ,,	కన్యకా పరమేశ్వరీ సత్రం.
గుంటూరు	14 ,,	మెడికల్ స్టోర్సు - కొత్తపేట.
మచిలీపట్టణము	16 ,,	ఆనంద ఫార్మసీ - కెమిస్ట్సు - మెయిన్ రోడ్డు.
రాజమండ్రి	19 ,,	ఈశ్వరరావు & కో., జండాపంజులు 3/101, ఇన్నీసు పేట
భీమవరం	20 ,,	ప్రసాద్ సన్సు అండ్ కంపెనీ - మందులషాపు.

బెంగుళూర్ : 15 తేది ఉ॥ 9 గం॥ మొ॥ 11 గం॥ వరకు సా॥ 4 గం॥ మొ॥ 6 గం॥ వరకు మెసర్సు సిటీ కెమిస్ట్సు - సర్పే.

ఖరగ్‌పూర్ : 4 తేది ఉదయం - సాయంత్రం యునైటెడ్ మెడికల్ స్టోర్సు - కెమిస్ట్సు అండ్ డ్రగ్గిస్టులు, N. T. E. 155, గోల్బజారు మార్కెటు.

జమ్మి వెంకటరమణయ్య అండ్ సన్సు,

బ్రాంచీలు

గుండా కృష్ణమూర్తి బిల్డింగ్సు, 17/329, నాగేశ్వరరావుపంతులురోడ్డు - గాంధీనగర్ పోస్టు - విజయవాడ.

పెనుగొంటివారివీధి - విజయనగరంసిటీ—132/1, హారిసన్ రోడ్డు - కలకత్తా.

నెల్లూరు పట్టుచీరలు

విమర్శకుడు

శ్రీ గోపాలరెడ్డిగారి కార్యక్రమం

శ్రీమద్ ట్యాక్సాంధ్ర డ్యాన్సు కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ గోపాలరెడ్డిగారు 16 నేడు ఉ. 11-30 గంటలకు ఎక్స్‌ప్రెస్‌లో ఢిల్లీ బయలు వెళ్లనున్నారు.

16 తేదీనుండి 22 వరకు ఢిల్లీలో ప్రత్యేకంగా ఏర్పాటుచేయబడిన ఆర్ట్ హాల్‌లో ప్రదర్శిస్తారు. ఈ కార్యక్రమ వివరాలు ఢిల్లీలో తెలియవు.

22 నేడు మ. 1-30 గంటలకు ఎక్స్‌ప్రెస్‌లో హైదరాబాదుపోయి, 27 తేదీ ఉదయం అక్కడినుండి, 27 తేదీ రాత్రి 9.25 గంటలకు బయలుదేరి ఢిల్లీపోయెదరు.

* * *

పెన్నకు వరదలు: అధికార్ల జాగ్రత్త: ఒక పశువుకూడా రక్షింపబడలేదు

9 తేదీ ఉదయం పుష్పగిరి పెన్నకు పెద్దవెల్లాటూరు వద్ద ఉధృతంగా ప్రవహించింది. ఆ రోజు రాత్రి 18 అడుగులుండింది. ఆవాటి ప్రాంతాలలో 6 గంటలలోపుగా 20.7 అడుగులకు పెరిగి, తెల్లవారుజామున 1-30 నుండి ప్రవాహం పట్టణం తక్కువుగా పట్టింది. 9 తేదీ 18 అడుగులయింది. ఈ రోజు (10 తేదీ) ఉదయం ఆరుగంటలకు 3.6 అడుగులకు (అంటే 14 అడుగులతగ్గుటకు) క్షీణించింది.

అధికార్ల జాగ్రత్త

పెన్నకు వరదలొస్తున్నట్లు 7 తేదీ రాత్రి మూడు మండలాల ఇంచార్జి ఆఫీసర్లకు, ఒక్కొక్కరికి ఒక్కొక్క ఊరు ఇంజనీర్లుగారు స్వయంగా పోయి, తమ ఏర్పాట్లుచేసి వచ్చారు.

ప్రవాహం మధ్యలో చిక్కుకున్న పసులకాపరికి రక్షణ

పాట్టపాళెం వల్లంరెడ్డి కృష్ణారెడ్డిగారి పశులశాలలో ఫుల్ క్రిస్మాలలో 18మంది యువకులు 8 రోజు ఉదయం పశువులను, వూరి ఎనుదగ్గర, పేటి మధ్యలోవున్న 200 ఎకరాల కైలాల్యంలో దిగబిట్ల మీద తోలుకొనిపోయి, పోయిన ఆదివారంనాడు ప్రవాహంలో చిక్కుకొని వున్నవట.

పశులశాలకు ప్రాణాన్ని దిగ్మించిన వెంటనే సంతోషంగా శ్రీ ఆవంద రాంగారు మధ్యాహ్నము సా. 20 ల బహుమతిని యిచ్చారట. 26 గంటలశాలం ఒంటరిగా, మృత్యుముఖంలో ధైర్యంగా వుండినందుకు పశువులశాలకు శ్రీనివాసులను సూచా ఆనందరాంగారు సా 10 లు యిచ్చారట.

1954లో యిట్లాటి బ్రహ్మాండమైన వెల్లాటూరు పెన్నకు వరదలలో పెన్నకు పశులశాలకు ఏమీ జరగకుండా కాపాడిన శ్రీ ఆవంద రాంగారు ఈ సంవత్సరం కూడా ఆ పశులశాలను కాపాడుకొన్నారు.

ఈ సంవత్సరం 9 నేడు వుదయం బస్సులో వచ్చిన ప్రయాణంలోనుండా కొంత ప్రవాహంలోనుండా ఈదుకొని, పశులశాలకు వచ్చి, ఆయనకు ధైర్యం చెప్పి, ఆకని సమయానికి గల్లు ట్యూబులు తగిలించి, దానిని తెప్ప చేసుకొని తగిలించి కొని ప్రవాహంలో ఈది పోట్టేసాలెంబర్గ్ యిరువురు సురక్షితంగా ఒడ్డుచేరారు. పశువులు మాత్రం యింకా ఆదివ్యమైన వున్నవట.

పశులశాలకు ప్రాణాన్ని దిగ్మించిన వెంటనే సంతోషంగా శ్రీ ఆవంద రాంగారు సుబ్బారాయుడు సా. 20 ల బహుమతిని యిచ్చారట. 26 గంటలశాలం ఒంటరిగా, మృత్యుముఖంలో ధైర్యంగా వుండినందుకు పశులశాలకు శ్రీనివాసులకు సూచా ఆనందరాంగారు సా 10 లు యిచ్చారట.

కవిపటవార్త

కాలేజీ సమ్మె విరమించబడింది

రేపు కాలేజీ తెరుస్తారట

ఈ రోజు జరిగిన సంప్రతింపుల ఫలితంగా, కమిటీ ఆమోదం లభించగలదనే నమ్మకంతో, కార్యదర్శి సుందరరామరెడ్డిగారు జీతాలు తగ్గించుటకు హామీ ఇచ్చినందున విద్యార్థులు సమ్మె విరమించారు. కాలేజీ గూడా రేపు తెరుస్తారు.

సామరస్యంగా పరిష్కారం జేసుకున్నందుకు యిరువురిని అభినందిస్తున్నాము.

ఈరోజు కాలేజివిద్యార్థుల సమ్మె పట్ల సానుభూతి సూచకంగా టవున్ లోని హైస్కూళ్ళుగూడా సమ్మెచేసినవి.

పోలీస్ మూడుచింతలదిబ్బ కాలనీలో ఆగ్నిమాపకశాఖవారిచేత కార్యాచరణ జరిగింది. ఈ కార్యక్రమంలో ఆగ్నిమాపకశాఖవారి ప్రతిభ చూచి ప్రజలు ముగ్ధులయినారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ సిబ్బందికి ఎస్.పి. గారు బహుమతులు యిచ్చి అభినందించారు.

సీతారామమైన్ సమ్మె విరమించబడింది

ఆ నెల 11 తేదీనుండి కొనసాగుతున్న సీతారామ మైకాగని కార్మికుల సమ్మె 7 తేదీ కార్మికుల కోరికలను తీర్చి విరమించారు. కమ్యూనిస్టు నాయకులు ప్రతిష్ఠకోరకు, కార్మికుల కష్టాలను కొట్టాలనుకొన్నారు గాని, వారు తీసుకు రాలు కేసినట్లుంది. అందువల్లనే సమ్మె విరమించక తీర్చలేదు. ఈ విషయము సులు లాంగిపుచేయుమాత్రం, మైకాపైనుండి ఫర్మిక్ పూర్తిగా ప్లంబించిపోయినుండేది.

ఆట్టుని కార్మికులకు యజమానులు అభినందనలు తెలియచేయుమని కార్మికులకు విజ్ఞప్తిచేస్తున్నాము. యజమానులకు విజ్ఞప్తిచేస్తున్నాము, కార్మికులు ఉద్రిక్తతలకు మళ్ళకుండా కార్మికులకు సహకరించవలసిందిగా యజమానులను కోరుతున్నాము.

* * *

అధికారవర్గం

గూడూరు సబ్‌కలెక్టరు

గూడూరు సబ్‌కలెక్టరు శ్రీ ఎం. శ్రీకృష్ణ ఐ.ఎ.ఎస్. ప్రజల శ్రేయోభిలాషిగా పనిచేస్తూ ప్రజల శ్రేయోభిలాషి గూడూరు ప్రజలు, పరిసరాలలో, చేసిన పట్టణాల ప్రజలు, ఆయనకు ఘనంగా వీడ్కోలు ఇచ్చారు. ఆయనకు ఘనంగా వీడ్కోలు ఇచ్చారు. ఆయనకు ఘనంగా వీడ్కోలు ఇచ్చారు.

పట్టణ ప్రముఖులు, ఉద్యోగులు ఆయనకు వీడ్కోలు ఇచ్చారు. ఆయనకు ఘనంగా వీడ్కోలు ఇచ్చారు. ఆయనకు ఘనంగా వీడ్కోలు ఇచ్చారు.

సెల్లూరుస్టేషనుకు రైళ్ల రాకపోకలు

అక్టోబరు 1 నేడునుండి సెల్లూరుస్టేషనుకు రైళ్ల రాకపోకల వివరాలను మార్చి యిచ్చారు.

	ఉత్తరంపోయేవి రాక	పోక	దక్షిణంపోయేవి రాక	పోక
1. విశాఖపట్నం-మద్రాసు పాసింజర్ బండి.	ఉ. 5-10	5-30	రా. 9-45	10-00
2. నిజాంపట్నం-మద్రాసు పాసింజర్.	ఉ. 3-- 1	3-15	రా. 5-- 3	5-13
3. పుష్ పుల్ మెయిల్	ఉ. 1-35	1-38	రా. 11-35	11-38
4. పుష్ పుల్	ఉ. 3-34	3-37	రా. 9-32	9-37
5. కోరమండల్ ఎక్స్‌ప్రెస్	రా. 6-50	7-- 5	రా. 7-43	7-53
6. పూరీ మెయిల్	రా. 11-07	11-- 5	రా. 3-32	3-37
7. మద్రాసు-విశాఖపట్నం పాసింజర్.	రా. 11-33	11-35	రా. 3-- 8	3-18

పాలిస్ క్రీడలు

నెల్లూరుమండల పాలిస్ క్రీడోత్సవాలు 9 నేడు రమ్యంగా ఆలంకరించబడిన పాలిస్ గ్రౌండ్సులో ఓ శ్రీ ఎస్. శ్రీనివాసరావు ఐ.పి.ఎస్. డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్‌గారు, డి. ఐ.జి. ఎస్. శ్రీ ఆనందరాంగారు పతకములకు ప్రారంభించారు. ఆనందరాం చరిత్రకి శ్రీనివాస రియల్ గారు బహుమతులు యిచ్చారు.

పత్రికల యొక్క పబ్లిక్ రిలేషన్స్ శ్రీ వేదవ్యాస్ లాంఛనప్రాయంగా పాలిస్ ఆండర్ సెక్రెటరీగా బదిలీ అయ్యారు. ఇది ఎంతో కష్టసాధ్యమైన పని. ఇలాంటి పుస్తమ అధికారిని పోగొట్టుకోవడం కష్టమే అయినా, వున్నత చదువుకి పోతున్నాడు కాబట్టి సంతోషంగా వీడ్కోలిస్తున్నాము.

నెల్లూరు డిప్టీ కలెక్టరు

శ్రీ వెంకటస్వామి నాయుడుగారు కూర్చుబడి, వారి బదులు తెలంగాణాలోని మహమ్మద్ నులాఖ్ దస్తగిరి ఘనీగారు నియమించబడి, చార్జుతీసుకొన్నారు. వారిని కూడా తీసుకొన్నారు. వారిని కూడా తీసుకొన్నారు. వారిని కూడా తీసుకొన్నారు.

ముత్తుకూరు సబ్ రిజిస్ట్రేరు

ఇంత కాలానికి మబ్రహ్మణ్యంగారు మత్తుకూరునుండి మూర్తిబడి, వారి బదులు సైదాపురంనుండి మునిరత్నంగారు నియమించబడ్డారట. ప్రాహిబిషన్ విషయంలో యీ ప్రాంతంలో పోయిన పోలిస్ పర్తిని స్థానమునిరత్నంగారు ఎంతవరకు పునరుద్ధరించగలరో మాద్దాం.

* * *

"వుం సవనం" శాస్త్రి నిర్యాణం

పది పంచకల్యాణాల శ్రీముఖ డా. పీటూరు శ్రీనివాసాచారిద్వారాను, స్వయం క్రియాశీలురైన వల్లెయ్యార్ వేదపండితుల చేయించిన శ్రీ అష్టాది వెంకటేశ్వరశాస్త్రి గారు, బండిమీరసుండీవతి 7-వ తేదీ వెల్లూరులో పరిణించారని తెలియుచు విచారిస్తున్నాము.

వీరదస్థ వెల్లూరులో పూ పవనంయే స్థాయిని ఆనుభవిస్తూనే వున్నారో తెలియదు. ఇంకొక్కడై వున్నారో తెలియదు.

వాస్తుసంతోషం, చతుర్వేదపారాయణం పూ పవనంయేరు వి. శాస్త్రిగారు వున్నదేనా, ఆనుభవపూర్వకంగా ఎవరూ చేయరంలేదు.

కాంచీశ్వరాచార్యస్వామిగారి మరణానికి మా సానుభూతిని తెలుపుకున్నాము.

* * *

ఊయ్యాల కాలువ అబందరస్థితి: ఒక బిడ్డమరణం

మూడవ వెల్లూరు వరిరంపన్యాసమున్న ఊయ్యాలకాలువ ఎలాంటి దిక్కూ లేకుండా, నిండుగా, కొన్నిచోట్ల గట్లు క్రైంచుకొని పొలుపువ్వదని, వీ వివిధ యిటీవల రెండు పంచాయితీల విద్యు అమలు వైదని, కాలువ అభివృద్ధిచర్యలు యీ కాలువకు గట్లునిర్మించి, యిటీమధ్య వైదాప్రాణాలు బలిగొనకుండా మాదలసిం దిగా, శ్రీ చక్కిరాల కాలనీపాలిగాను వ్రాస్తున్నాము.

పి. డబ్ల్యు. డి. అధికార్లు, మునిసిపాలిటీవారు టవున్‌లో కాలువకిరు వైపులా గట్లునిర్మించి, ప్రమాదాలు జరగకుండా కాపాడవలెను.

* * *



చిరంజీవి వెనుబల్లి శ్రీనివాసులు – సౌభాగ్యవతి వసుంధర

వీరి వివాహం ఆ 14 వేడి వెంకటగిరిలో జరిగింది.

పిల్లల కారికర చిత్రీకరణ పర్తిదర్శనం, సైకిల్ ఖండెం, స్టేట్ బ్యాంకు వీజంటు శ్రీ వి. ఆర్. మూర్తి గారి కాంపెంటరీ వాటి కార్యక్రమాలన్నిటిలో ప్రేక్షకులను ఎంతగా ఆకర్షించినవో, గాడి దల ఖండెం అంతి నిముఖకనుల్లించినది. ఈ కార్యక్రమాన్ని ఢిల్లీలో పాల్గొన్న పోలిస్ పిల్లలకు కలా ఒకదేవమస్తులు యిచ్చుటకు; శిశుసంక్షేమ సంఘకార్యదర్శి ఒకప్పుడు బహూకరించుటకు నిర్ణయించారు.

డి. యస్. పి. పరమేశ్వర్ ఆ పిల్లలంటు శ్రీ శ్రీనివాసరావుగారి పందన పమస్తు ణంతో కార్యక్రమం దిగ్విజయంగా ముగిసింది.

* * *

రాఘవయ్యగారి డిల్లీచర్చలు

ఆ నెల 28 వేడి ఢిల్లీలో జరిగిన ఆదిమజాతుల సలహాసంఘ సమావేశము వకు ఇండియా ప్రభుత్వ హోంశాఖవారి పిలుపుపై ఢిల్లీకి వెళ్ళిన రాఘవయ్యగారు ప్లానింగుమంత్రి నందాగారికి వేళంలో వ్యాప్తనపుగుర్తు ఆదాతర పట్టికలను సుదించి ఒక విజ్ఞప్తిని ఇచ్చి చర్చించిరి. నందాగారు మరొకసారి రాఘవయ్యగారితో చర్చించవలసి హైదరాబాదు పర్యటనను అర్థంటీ రాబోవని రాఘవయ్యగారికి షెటీలు ప్రాపిరి.

ఢిల్లీలో తుదిసారిగా రాఘవయ్యగారు ఎమ్మెల్యేలకు కాంగ్రెస్ కార్యకర్తలకు పాలిట్ ఆఫీసులో కాంగ్రెసు పంజాతి సురించియు, ప్రేమని పెద్దరాయి రేకముభి గారితో ఆసమాజాలు పిటీ పరిస్థితులను గురించియు, కాంగ్రెసు ఛిన్నిడి టుంగో ఆంధ్రా పర్తిస్థుర్యను యొక్క యా ని పెద్దరాజులు 20 లక్షల సభ్యులన్నాం పీక్షమను సురించి మాట్లాడారట.

* * *

జిల్లా యువజన కాంగ్రెస్

ఎజ్. వాసిక్యంత్రికాంగ్రెస్ అధ్యక్షులుగా; బి. రంగారావుగారు, పి. వరిపూలారెడ్డి పుపాధ్యక్షులుగా; యం. పాండురంగారెడ్డి కార్యదర్శిగా; డి. వేణుగోపాలరెడ్డి, కె. రమణారెడ్డి పహాయ కార్యదర్శులుగా; పి. చిన్నప్ప, పరిపంటి ప్రపవయ్య, కె. పోలిరెడ్డి, ఒంటేరు కోదండరామారెడ్డి, చెల్లా సోమిరెడ్డి, యం. కాల సుబ్రహ్మణ్యం, పి. విశ్వనాథగారలు పర్యటనగా వెల్లూరుజిల్లా యువజన కాంగ్రెస్ కార్యవర్గం ఏర్పాటుచేయబడి



బెమినేవారి 'విజయగోట వీరుడు' చిత్రంలో భారత నాట్యతారలు వైజయంతిమాల పద్మినిల అపూర్వ నృత్య సన్నివేశం.

అభిప్రాయం

విజయకోట వీరుడు

దక్షిణాది చలనచిత్రరంగంలో, కన్నడ చలనచిత్రాభివృద్ధిని నిర్మాతలు, కన్నడుగు ప్రముఖుడు శ్రీ వెంకటేశ్వర్ ఆ ప్రతి. వారు తీసిన చిత్రాలన్నీ కాన్సాసీలు కాబోయి, ఆ ప్రతి లో చెప్పుకోదగినవి. ఆట్టి చిత్రాలలో 'విజయకోట వీరుడు' ఒకటి.

ఈ చిత్రంలో ప్రధాన పాత్రధారులు ఎమ్. జి. రామచంద్రన్, ఎమ్. వి. రాజమ్మ, పద్మినిలు ముఖ్యపాత్రలు వహించారు. ఈ చిత్రం ఎమ్. జి. రామచంద్రన్ సొంత సంస్థ అయిన ఎమ్. జి. ఆర్. పిక్చర్స్ వారు నిర్మించారు. ఈ చిత్రం ఎమ్. జి. ఆర్. పిక్చర్స్ వారు నిర్మించారు. ఈ చిత్రం ఎమ్. జి. ఆర్. పిక్చర్స్ వారు నిర్మించారు.

ఈ చిత్రంలో ప్రధాన పాత్రధారులు ఎమ్. జి. రామచంద్రన్, ఎమ్. వి. రాజమ్మ, పద్మినిలు ముఖ్యపాత్రలు వహించారు. ఈ చిత్రం ఎమ్. జి. ఆర్. పిక్చర్స్ వారు నిర్మించారు. ఈ చిత్రం ఎమ్. జి. ఆర్. పిక్చర్స్ వారు నిర్మించారు. ఈ చిత్రం ఎమ్. జి. ఆర్. పిక్చర్స్ వారు నిర్మించారు.

ఈ చిత్రంలో ప్రధాన పాత్రధారులు ఎమ్. జి. రామచంద్రన్, ఎమ్. వి. రాజమ్మ, పద్మినిలు ముఖ్యపాత్రలు వహించారు. ఈ చిత్రం ఎమ్. జి. ఆర్. పిక్చర్స్ వారు నిర్మించారు. ఈ చిత్రం ఎమ్. జి. ఆర్. పిక్చర్స్ వారు నిర్మించారు. ఈ చిత్రం ఎమ్. జి. ఆర్. పిక్చర్స్ వారు నిర్మించారు.

—పద్మనాభరావు

కోపూరులో మరొక హత్య

నెల్లూరు పట్టపగలు హత్యకు సంబంధించిన తక్కిన యిద్దరు ముద్దాయిలూ కోర్టులో హాజరు

—0—

వట్లు కళ్ళీనయి చెల్లుకున్నారు.

* * *

పుస్తకాల బహూకరణ

తేదీ 203 విద్యార్థులకు 203 విద్యార్థులు ఏమాలాగి బహూకరించి వందనం శ్రీ వెంకటరపు రామారెడ్డిగారి, కార్యదర్శి శ్రీ పి. వి. రమణారెడ్డిగారు కృతజ్ఞతలు తెల్పుకున్నారు. రామారెడ్డిగారు యాంత్రికవిద్యార్థులకు ప్రత్యేకమైన బహూకరించవలెనని, ప్రధానోపాధ్యాయులు ఆలోచించవలెనని కోరారు.

* * *

తిరుమెంగళా చార్యులుగారి నిర్యాణం

రంగనాయకులకేట వాస్తవ్యులు, పంచాగ్ని ఖండేరులు, మతి విషయంగా ఎంతో పరిశోధనచేసినారు, పలు వ్యాసములు వ్రాశారు. తిరుమెంగళాచార్యుల అయ్యవార్లు గారు 3 తేదీ అస్తమించారు. వీరు రంగనాథస్వామి కొన్ని వైఖర్యములు చేయుచుండిరి.

* * *

విద్యాప్రవాహాం క్షీణింపు పరిశీలన సంఘం రాక

పెదవరి విద్యాప్రమాణం క్షీణించడానికి కారణాలను పరిశీలించుటకు ఆంధ్ర ప్రభుత్వంచే నియమించబడిన సంఘం 3 తేదీ వెల్లూరు వచ్చింది. ఈ సంఘ సభ్యులు వచ్చేది, ఈ సమస్యలపై ఉద్యోగ వ్యక్తులతో చర్చించింది. ఈ సంఘ సభ్యులై డాక్టర్ వి. యస్. కారాయణ, వి. నరసింహారెడ్డి, ఆంధ్రమహిళా కాంగ్రెస్ కార్యదర్శిణి, వీరున్న వైద్యాధికారి మరి కొందరున్నారు. వీరు ఈ సమస్యపై అంధ్రపత్రికలు ప్రతినిధులతో మాట్లాడినప్పుడు, ఉపాధ్యాయులకు ట్యూషన్లుపోవడం వల్ల క్లాసు గ్యాంగులో శ్రద్ధ తగ్గడం; విలువలు తగ్గిపోవడం; మారు భాషలలో పాఠ్యపుస్తకాలు విద్యార్థులకు భారం కావడం— విద్యాప్రమాణం తగ్గిపోవడానికి యిని కారణాలని చెప్పారు. ఈ సమస్యలు ఆంధ్రదేశంలో మాత్రమే కాకుండా అఖిలభారతమంతా వీని చేతులు వెలుచున్నాయి.

* * *

బజారు ధరలు

మేలురకాలు	బస్తా 1.5	350— 0—0
వి. వి.	,,	280— 0—0
వెల్లకేసు	,,	300— 0—0
మిరియాలు	100 పౌండు	45— 0—0

* * *

నీటివుట్టం

నెల్లూరు ఆబ్జర్వేటరీ	3. 6 ఆ.
పంగం ఆబ్జర్వేటరీ	3. 6 ,,
నెల్లూరు రెయిన్	10. 3 ,,
1955 సెప్టెంబరు	20. 15 ,,
ఎక్కువ రెయిన్	5. 9 ,,

ఈ సంవత్సరం ఇప్పటికి 23 అంగుళాల వర్షం పడింది.

STYER tractor
for
Fuel Economy
Brutal Strength
Controlled Power out put.
Proves the Difference
at the Wheel.. to day.
Limited Stock
CONTACT
Lalitha Agencies
NELLORE

రాష్ట్రోద్యోగులతో కలసిపోరాడి నప్పుడే న్యాయంజరుగుతుంది

ఆంధ్ర సర్కిల్ పోస్టల్ వుద్యోగుల మహాసభలో కేంద్రోద్యోగులకు శ్రీ గురుస్వామి సలహా

ఆంధ్రసర్కిల్ పోస్టుమెన్, 4వ తరగతి వుద్యోగుల చతుర్థ వార్షికమహాసభ, యీ నెల 5, 6 తేదీల్లో నెల్లూరు కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు భవనంలో, జయప్రదంగా జరిగింది. వివిధజిల్లాలనుండి 200 మందికి పైగా ప్రతినిధులు సభలో పాల్గొన్నారు. మద్రాస్ సర్కిల్ పోస్టుమెన్ 4వ తరగతి వుద్యోగుల సంఘాధ్యక్షులును, ప్రముఖ కార్మిక నాయకులు నైన శ్రీ టి. యస్. రామానుజంగారు సభ కధ్యక్షత వహించారు.

ప్రారంభోపన్యాసము

అఖిలభారత రైల్వేసమాఖ్య అధ్యక్షులు శ్రీ యస్. గురుస్వామిగారు మహాసభను ప్రారంభిస్తూ, తెలుగులో చక్కగా మాట్లాడారు. మొదటి పే కమిషన్ సిఫార్సులను వివరించిన తర్వాత, రెండవ పే కమిషన్ విషయం ప్రస్తావిస్తూ అది కంచదార పొదిగిన చేదుమాత్రగా వుండగలదని, ఆ కమిషన్‌లో కార్మికుల సమస్యలను గురించి తెలిసిన వారెవ్వరూ లేరనీ, అందువల్ల ఆ కమిషన్ వల్ల న్యాయం జరుగుతుందని ఆశించడం అసాధ్యం... పొందదమే కాగలదన్నారు. రాష్ట్ర ప్రభుత్వాల, స్థానికసంస్థల వుద్యోగులతో కలసి కేంద్రప్రభుత్వోద్యోగులు పోరాడినప్పుడే, వారి సమస్యలు పరిష్కారం కాగలవన్నారు. 12 సంవత్సరాలకొకసారి పురస్కరించి పే కమిషన్ వేసినదానివల్ల ప్రయోజనం లేదని, బ్రిటన్‌లోవలె శాశ్వత కౌన్సిల్‌లను ... స్థాపించవలెనని సూచించారు. మొదటి పే కమిషన్ యిచ్చిన సౌకర్యాలను తగ్గించవద్దని, వారు సిఫార్సుచేసిన నూటికి 50వంతుల కరువు భత్యమును జీతంలో కలిపి వేయాలని కోరాలని చెప్పారు. పెన్షన్ కంటే ప్రావిడెంటు ఫండ్ గ్రాట్యుయిటీ ఎంతో మేలని చెప్తూ, కరువు భత్యమును కూడ కలిపి, ప్రావిడెంటుఫండును లెక్కగట్టాలన్ని కోరారు. కొత్తస్కేళ్లు బూటకంగా వున్నవనీ, స్కేళ్లు నిర్ణయించేటప్పుడు సర్వీసుకు ప్రాధాన్యం యిచ్చి, పాతసీనియర్ వుద్యోగులకు న్యాయం జరిగేటట్లు చూడాలని ప్రభుత్వమును కోరారు. కనీసం 1957 జూలై 1వ తారీఖున ప్రభుత్వం ప్రకటించిన 4వ తరగతి వుద్యోగులకు రు. 35 నుండి రు. 95/-ల, 3వ తరగతివారికి రు. 75 నుండి రు. 300/-ల స్కేళ్లనైనా గట్టిగా అమలుచేయమని కోర వలసినదిగా పోస్టల్ కార్మికులకు సూచించారు.

పిమ్మట సర్కిల్ కార్యదర్శి శ్రీ యం. రామమూర్తిగారు, పెద్దలుపంపిన సందేశాలను సభలో చదివారు.

అధ్యక్షుని ప్రసంగం

సభాధ్యక్షులు శ్రీ టి. యస్. రామానుజంగారు ప్రసంగిస్తూ, రెండవ పేకమిషన్ వల్ల ఏమీ జరగబోదని, దాని పరిశీలనాంశాలలో కేంద్రవుద్యోగులతో రాష్ట్ర స్థానికసంస్థల వుద్యోగులను జతపరచినప్పుడే స్పష్టమైనదనీ, అందులో "ఏమాత్రం ఎక్కువ జీతాలివ్వ వద్దు" అనే హెచ్చరిక చేయబడిందని చెప్పారు. ప్రభుత్వానికి కార్మికులకుమధ్య పూర్వంవున్న సౌమ్యతగ్గ భావంపోయి, వారు సమానులనే భావం కలగాలని, అందుకు అనుగుణ్యంగా వారికుపరిమధ్య సలహా సంప్రదింపులు జరుగుతుండాలని ప్రధాని శ్రీ నెహ్రూ, పోస్టల్ సమ్మెకు మూడురోజుల ముందు చేసిన సూచన మరుగుపడి ప్రభుత్వోద్యోగులకున్న సౌకర్యాలుకూడా దూరం అయిపోతున్నవని; కేంద్ర ప్రభుత్వోద్యోగి సమ్మె చేయకూడదని, ప్రదర్శనాలలో పాల్గొనకూడదని కాండక్టురూల్సు మార్పు చేయబడి అవి అమలుజరగడంతో ఆశేషమంది వుద్యోగాలనుండి బర్తరఫ్ కావడం జరిగిందని, అందువల్ల కార్మికుల ట్రేడ్‌యూనియన్ హక్కులకే భంగం వాటిల్లిందని చెప్పారు. నేటి ప్రభుత్వోద్యోగి దాసానుదాసుడుగాడని, స్వతంత్ర భారతపౌరుడని చెప్పారు. 18 లక్షల కేంద్రప్రభుత్వోద్యోగులున్నారని, వారి తరఫున కనీసం ముగ్గురు ప్రతినిధులను పార్లమెంటుకు నామినేట్ చేయకూడదా అని అడిగారు. ప్రారంభజీతంతో సమానంగా పెన్షన్ వుండాలని కోరారు. 4వ తరగతి పోస్టలు వుద్యోగులు వారానికి 9½ గంటలు ఎక్కువగా పనిచేయడంవల్ల వారికి నూటికి 25 వంతులు పనిభారం పెరిగిందనీ, అందువల్ల దీనికి పరిహారంగా ప్రావిడెంటుఫండు యివ్వాలన్నారు. ఏ ఒక్క పోస్టుమెన్‌కూడ వుద్యోగం నుండి తొలగించబడబోదని పూర్వం శ్రీ జగ్జీవన్‌రామ్ చేసిన వాగ్దానాన్ని చెల్లించాలని విజ్ఞప్తి చేశారు.

కలపాగ, దుస్తులు, గృహ, విద్య, వైద్య, పండుగల అడ్వాన్సులవగైరా సౌకర్యాలు ఏ విధంగా పోస్టల్ కార్మికులకు ప్రయోజనకరంగా లేవో వివరించారు.

తర్వాత ఆంధ్రసర్కిల్ కార్యదర్శి శ్రీ యం. రామమూర్తిగారు ఆఫీసర్లను ఆదుపులోవుంచాలని, పోస్టల్ పరివారులకు కనీస మానవసౌకర్యాలను కలిగించాలని ప్రభుత్వాన్ని కోరారు.

కామ్రేడ్ జయంత్ కూడ ప్రసంగించారు. శ్రీ శకాల లక్ష్మీనరసారెడ్డి అధ్యక్షులుగా, పాతకార్యదర్శి శ్రీ యం. రామమూర్తిగారే తిరిగా కార్యదర్శిగా, ఆంధ్ర సర్కిల్ పోస్టుమెన్, 4వ తరగతి వుద్యోగుల సంఘకార్యవర్గం ఎన్నుకోబడింది.

—మా. వి.

గవర్నరు హాజరుకాని
గవర్నరు కార్యక్రమాలు

అనారోగ్యంతో గవర్నరు తన కార్యక్రమాన్ని రద్దుచేసుకొని పోయినా, వారి కార్యక్రమాలు మాత్రం కొన్ని యధావిధిగా జరిగిపోయినవి. వాటిలో కలెక్టరు శ్రీ శ్రీనివాస్‌చారి, రివిన్యూ సిబ్బంది వ్యయప్రయాసలతో ఏర్పాటుచేసిన రెడ్‌క్రాస్ వైజ్ఞానిక కార్యక్రమం ఒకటి; రెండవది చెంగన్నగారి అనాధ శరణాలయం; మూడవది—నెల్లూరు కండ్రిగలో శ్రీ కొర్ల శ్రీనివాసులురెడ్డిగారి పొలంలో జరిగిన ట్రాక్టర్ల ప్రదర్శనం.

వైజ్ఞానిక ప్రదర్శనం

గత 27 తేది సాయంకాలం పురమందిరంలో జరిగిన రెడ్‌క్రాస్ వైజ్ఞానిక ప్రదర్శనానకు కలెక్టరు శ్రీ శ్రీనివాస్‌చారిగారు అధ్యక్ష్యం వహించారు. అధ్యక్ష్యం వహించివుండవలసిన గవర్నరుగారు తాను రాలేకపోయినందుకు కలెక్టరుద్వారా విచారాన్ని ప్రకటించారు. వాకాడు బాలకృష్ణారెడ్డిగారి హాస్టలు; అన్నపూర్ణమ్మగారి బాలికాహాస్టలు; శ్రీ కస్తూరిదేవి విద్యాలయం బాలికలు; కుమారి పల్లి, కుమారి చంద్రలేఖ, పద్మప్రియలు మనోజ్ఞంగా నృత్యంచేసి రసికుల మెప్పించారు.

అనాధ శరణాలయం

27 తేది అనాధ శరణాలయం కార్యక్రమానికిగూడా కలెక్టరుగారు అధ్యక్షత వహించారు. శ్రీ ఒక్కేటి విశ్వనాధరావు పంతులుగారు ఆశ్రమ చరిత్రను వివరిస్తూ, సభ్యులకు స్వాగతం చెప్పారు. శ్రీ వేగూరు వెంకటప్పయ్యగారు, విరాళాలు పంపిన దాతల పేర్లను, సందేశాలను చదివారు. గవర్నరు శ్రీ గిరి మొదలు అతుల్యఘోష్ వంటి బెంగాల్ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులవరకు సందేశాలు పంపిరి; గవర్నరు సచార్ మొదలు అనేకమంది ఆసేతు శీతనగరపర్యంతం వున్న ప్రముఖులు యథోచితంగా మొత్తం 393 రూపాయలు విరాళాలు పంపారు. శ్రీ బాలు నాయుడుగారు బహూకరించిన షీల్డును శ్రీ శ్రీనివాస్‌చారిగారు పరిశీలించారు. హోటలు యజమానుల సంఘంవారు బహూకరించిన నూతనవస్త్రాలను, మిఠాయిని శరణాలయ బాలురకు పంచారు. వైజ్ఞానిక ప్రదర్శనం, విరాళాలకై చెంగన్నగారి విజ్ఞప్తి అనంతరం, శ్రీ తిక్కవరపు రామిరెడ్డిగారు వందన సమర్పణం గావించారు.

వల్లూరు కండ్రిగలో యాంత్రిక వ్యవసాయ ప్రదర్శనం

వల్లూరు కండ్రిగలోని శ్రీ కొర్ల శ్రీనివా

—కారవ 10వ పేజీలో

విజయలక్ష్మి రెష్టారెంటు

నిడుబ్రోలు : (పి. వి. యస్. టాకీస్‌వద్ద)

బ్రాహ్మణ కాఫీ-భోజన హోటల్ - కాఫీ, టీ, ఫలహారములు పరిశుభ్రమైన భోజనము - ఒకసారి వచ్చి చూడండి. టీ, డిన్నరుపార్టీలకు మా సప్లయిర్సుచే సర్వ చేయించబడును. మా ప్రత్యేకతను గమనించండి.

మీ కోరకు, మీ ఆదరణ కేదియుందు : విజయలక్ష్మీ రెష్టారెంటు.

కొకర్ల కామాక్షయ్యగారి పక్షవాతనివారణి డిపో

మా "భువనేశ్వరి" గుళికలు (రిజిష్టర్డు) పక్షవాతం, రుద్రవాతం, చచ్చు, తిమ్మెర్లను త్వరలో గ్యారంటీగా కుదుర్చును. మా ఫోటో ట్రేడ్‌మార్కుగల కొమ్మదమాత్రమే వాడుము. వ్యాధి వివరములు తెలుపుడు — యింతకు మించిన ప్రపంచములో లేదు.

ఒక వారమునకు ఔషధము రూ. 7/- లు. ప్యాకింగ్‌పోస్టేజి వేరు.

'ఆయుర్వేదకేసరి' - 'వైద్యవిశారద' 'కవిరాజ్' కొకర్ల వెంకటప్పయ్య

పక్షవాతనివారిణి (రిజిష్టర్డు) ఆయుర్వేద ప్రాక్టీషనరు . 222, కొకర్లవారివీధి. నెల్లూరు.

వేంకటేశ్వర ఆయుర్వేద నిలయము

చింతలవారు

అలమూరు పోస్టు తూర్పు గోదావరిజిల్లా

ప్రశస్తమైన ఆయుర్వేద ఔషధములు లభించును

ఆంధ్రప్రదేశమందంతటను బ్రాంచీలు . ఏజన్సీలు గలవు

బ్రాంచి : : ట్రంకురోడ్డు - నెల్లూరు

పంచాంగం

నిమ్మగడ్డ వేంకటేశ్వరశాస్త్రి

అక్టోబరు 13 తేదీనుండి నవంబరు 11 తేదీ వరకు ఆశ్వయుజమాసము.

వృష్టి

యీ మాసమున అనావృష్టియోగములున్నను అక్టోబరు 18, 19 తేదీలందు పశ్చిమదిశ శుక్రక్షేత్రమున గురు అస్తమయం శాస్త్రవచనం. 'గురురస్తంగతో వృష్టిః, శుక్రక్షేత్రే జలాగమః' అను శాస్త్రవచనాను సారముగ వర్షయోగములకు కారణము. అక్టోబరు 13, 15, 16, 17 తేదీలు 19 తేదీనుండి నవంబరు 5 తేదీవరకు 7, 8, 9, 11 తేదీలు సాంద్ర వాడి వృష్టియోగములు.

చిత్తకార్తె

అక్టోబరు 10 తేదీనుండి 23 తేదీ వరకు చిత్తకార్తె. అక్టోబరు 11, 12 తేదీలు వృష్టి.

అక్టోబరు తిధులు

11 శని	త్రయోదశి	ఉ	7-47 గం. వ.
	చతుర్దశి	తె	5-36 గం. వ.
12 ఆది	● అమావాస్య	రా	2-53 గం. వ.
13 సోమ	ఆశ్వయుజ శుద్ధపాడ్యమి	రా	12-18 గం. వ.
14 మంగళ	విదియ	రా	9-42 గం. వ.
15 బుధ	తదియ	రా	7-13 గం. వ.
16 గురు	చవితి	సా	4-59 గం. వ.
17 శుక్ర	పంచమి	మ	3- 5 గం. వ.

★ శివారెడ్డి పద్యాలు ★

సుందరయ్య సూక్తి

సోమా రెడ్డి కవిత్వము
అమాలా గ్రమ్మ వింటే అంతా తీపే
మామూలు భాష, పండిత
పామరజన రంజకమ్ము ప్రతిదీ క్రొత్తే!

చదువుకున్న వాడు సంసారి పిలకాయ
కులమువాడు మంచి కుర్రవాడు
అల్లడాయె నీరు నచ్చట్లు ముచ్చట్లు
కళ్ళకాస్తి కావ్య కన్యనిచ్చి!

అర్థగర్భితంగ, అతి చమత్కారంగ
తెచ్చిరిచ్చినాడు తేచి 'దుర్భ'
సుందరయ్యసూక్తి సుకుమారి పద్యాల
ప్రాత క్రొత్త కవులబట్టిమాచె

కీ॥ శే॥ ఉన్నవ

ధీరుడు వున్నవలక్ష్మీ
నారాయణ శరము జేరినాడనివింటిరా!
వారిని తెలియని మనజాలు
భారతదేశమున లేరు బహుకాలముగా

అందలేని స్త్రీల కాధారభూతమ్ము,
దేశసేవకుల్లో దిగ్గజమ్ము,
దీప్త తార గాంధి దివ్యావతారమ్ము,
మరుగుపడియె, తెలుగు మైలపడియె!

కాంచనపల్లి కనకమ్మ

గుణవతి, విద్యావతి కాం
చనపల్లి కనకమ్మ తెల్గుసాహిత్యంలో
మెలగ కత్తె కన్నమూసిం
దని నమ్మక మైనవార్త ఆంధ్రుకు దెబ్బే!

క్షయాసుపత్రి

తిరిగివచ్చినాడ, తెలిసింది రాజగో
పాలదాస్త్రు, అతనిమాట జెపితె
పలురకాల క్షయలు పరుగెత్తి పోతాయి
అని ప్రతీతి ఏమి కాస్తవాని!!

కలిచేడు సమ్మె

కలిచేడు సమ్మెవిషయము
కలిబెట్టాదితేన్న, నిజము కక్కి కాస్తా
తలదూర్చిరి కామ్రేడులు,
కలహానికి వెంట్టమొదటి కారకులోర్యే.

అయితె వాళ్ళకిచ్చె ఆదాయమేముంది
దీనివల్ల? వారి దేదెకుంకమ!
పార్టి ప్రుప్పబట్టి పడిపొద్ది చెడిపోద్ది
పదను బెట్టకుంటె పాలిటిక్సు.

కడుపునిండకూడు గావాలనంటుంది
కూడు బెట్టిసాక వాడికొంప
కొల్లగొట్టి గొంతుగోర కాలనంటుంది
ఎఱ్ఱపురుగ! మాస్కోగో జైదాటు!

ఆలుమగలమధ్య అగ్గిముట్టిస్తుంది
తగువు తెంచుకుంది తల్లి, బిడ్డ
పందు, కమ్యూనిస్టు సైతాను చేతుల్లో
జిక్కకండి కష్టజీవులార!

అత్తివరపు మోహనమ్మ

మోహనమ్మ భోయ్య మూడేళ్ళు దాటాయి
ఆ మెసంగ తెత్తె రామిరెడ్డి
కల్లెంటనీరు గారు, వ్యాసయుంలో
అంతు లేనిబాధ! ఎంచెన్ను!

పాదయాత్ర

కాలినడకతోడ కాంగ్రేసుసంజీవి
వూరువూరుతిరిగి ట్యాకు కేస్తె
క్రొత్తకోర్కెబుస్తె కోర్వూరు కాలూక
పోవియట్లో ఏమిచోద్యమండి!

లేగుంటపాడు జెండ

మాస్కోపిచ్చిపంచు మావూరుమాలల్లో
కాంగిరేసుజెండ గట్టినాడు
మాదిగమ్మునిట్టు మనస్వర్ణ బుజ్జయ్య
వంటి కాలిమీద కుంటి చేస్తో!!

గుంటూరు పోలీసు

ఆంధ్రి కాంగిరేసు అధినేతరంగన్న
కర్సబోతె తిరిగిపట్టకొచ్చె
అంట బెట్టితిరిగి గుంటూరుపోలీసు
తెలివితేట్లు జెప్ప వలవి గావు!

ఖద్దరుహాండి (మోదేగుంట)

రామిరెడ్డి గారు 'నామూడు' గమనించి
'రెండుమాడ' ఖద్దరూండిలిస్తె
మోటుఖానగొంటి మెంయు లేక వస్తుంద
తిరిగి వాపునిస్తె తీసుకోం!

పాటూరు ప్రశ్న

రేటు ఎయుటజాను, బొకాయుప్రేటు
అకువక్కగలిని అర్థణొద్ది
అమిరచీపు పొయ్యి అడిగెనే రాండయ్య
పేరు లచ్చినరుకు పెద్దచెయ్యి!

★★ పల్లెలు ★★

(5-వ పేజి తరువ)

ఏర్పాటు చేస్తూ, గ్రామంలో రైతుకూలీల పురోభివృద్ధికి, వారిమధ్య అన్యోన్యతకు కృషి జేయుటకు తీర్మానించ బడింది.

అధ్యక్షులు -నుంకర వెంకయ్య; వుపాధ్యక్షులు—ఆకురాతి శంకరయ్య; కార్యదర్శి—నుంకర గోపాలయ్య; సహాయ కార్యదర్శి—గండికోట వెంకయ్య; కోశాధిపతి—కవ స్తపు వెంకయ్య; కార్యవర్గ సభ్యులు—కేటగిరి మునియ్య, కేటగిరి ఆరోగ్యారప్ప, పర్స సుబ్బయ్య, నలబోతు గోవిందయ్య.

—ఆకాశరామన్న.

* * *

దొర్నాలపాళెం పోస్టు

గత 29 తేది యీ గ్రామంలో పోస్టాఫీసు నెలకొల్పబడినది. వెంకనపాళెం, దొరువుల పాళెం, గమళ్ళపాళెం, రొయ్యలపాళెం, మిట్ట పాళెం, పేర్నేటిపాళెం గ్రామాలు యీ పోస్టాఫీసుక్రింద చేరివుంటవి. —వానీఫ్.

* * *

ముంగలదొరువు శిబిరం

తోటపల్లిగూడూరు బ్లాకువారి అధ్వర్యమున, ముంగలదొరువు అగ్రహారంలో, మాగుంటవారి ఔదార్యంతో నెలకొన్న ప్రాధమిక పాఠశాల భవనంలో గత 28 నుండి 30 తేది వరకు గ్రామసహాయకుల శిక్షణా శిబిరం నిర్వహించ బడింది. శిబిరానికి శాసన సభ్యులు శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారు ప్రారంభోత్సవం గావించారు. శ్రీ మాగుంట రామచంద్రారెడ్డిగారు, పతాకావిష్కరణ జేశారు. ప్రారంభ సమావేశానికి పంచాయితీ అధ్యక్షులు శ్రీ దువ్వూరు ముద్దుకృష్ణారెడ్డిగారు అధ్యక్షత వహించారు. శ్రీ సుబ్బారెడ్డి గారుఉపన్యసిస్తూ గ్రామాలు దేశానికి జీవనాడులని, గ్రామీణుల దేశానికి ఆయువుపట్టని, కావున దేశాభివృద్ధి అంటే గ్రామాభ్యుదయమని, యీ గ్రామాభ్యుదయ కార్యక్రమాలను సమన్వయ పరచునదే సమాజ వికాస పథకమని, కావున గ్రామస్థులు యీ అవకాశాన్ని చక్కగా వినియోగించుకొని అభివృద్ధి చెందవలసిందిగా పురోభోధించారు. జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ యస్. వెంకటరాజుగారు, సాంఘిక విద్యనుగూర్చి, అడిషనల్ జిల్లా వ్యవసాయ శాఖాధికారి శ్రీ పి. వై. చింతామణిగారు ఆధునిక వ్యవసాయ పద్ధతులనుగూర్చి వుపన్యసించారు. బాపట్ల పశ్వరక్షణాధికారి శ్రీ కృష్ణస్వామినాయుడుగారు పైర్లకువచ్చే తెగుళ్లు, వాటి నివారణనుగూర్చి మాట్లాడారు. బి.డి.ఓ. శ్రీ దస్తగిరిగారు వందన సమర్పణం జేశారు. తక్కిన రెండురోజులు కార్యక్రమాల్లో ఆయాశాఖల విస్తరణాధికార్లు వారి వారి అంశాలనుగూర్చి వుపన్యసించిరి.

శిబిర నిర్వహణలో శ్రీ ముద్దుకృష్ణారెడ్డి పరిశ్రమల సహకారం ప్రశంసనీయం.

—ఓ. వి.

* * *

ఈదగాలిరోడ్డు దుస్థితి

సర్వేపల్లినుండి వున్న బ్రాంచిరోడ్డుమీద మెటలుపరచి ఎనిమిదేళ్ళయింది. రోడ్డు గుంటలుపడి, బస్సు, బండ్లు రాకపోకలు అత్యంత ప్రయాసతో జరుగుతున్నవి. ఈరోడ్డు దుస్థితిని బాగుచేయని అర్జీలమీద అర్జీలిచ్చుకుంటున్నాము. ఫలితంమాత్రం లేదు. విచారించగా ప్రతి సంవత్సరం ఎస్టిమేట్లుమాత్రం తయారు చేస్తున్నారని, కంట్రాక్టర్లెవరూ ముందుకు రాక మూలపడ చేస్తున్నారని తెలిసింది. కంట్రాక్టర్లు రాలేదని దశాబ్దాల పర్యంతం మా రోడ్డు స్థితి యిట్లా వుండవలసిందేనా? జిల్లా బోర్డు ప్రెసిడెంటుగారూ! మీ జీపు నొకసారి మారోడ్డుకు త్రిప్పి, దాని అధ్వాన స్థితినిచూచి, తగిన చర్య జరపండి ప్రభూ!

—ఒక ప్రయాణీకుడు

* * *

సూళ్లూరుపేట పోస్టాఫీసు

సూళ్లూరుపేట పోస్టాఫీసులో ఒక పోస్టుమాస్టరు, యిరువురు గుమాస్తాలు పని చేస్తున్నా, వారి నిత్య కార్యవిధానంలో అలస్యం జరుగుచున్నదని తెలుస్తున్నది. మనీ ఆర్డర్లు, రిజిస్టర్లు, సేవింగ్సుబ్యాంకు పనులన్నిటిలో అర్థగంట, ఒకగంట వాయిదాలు వేస్తున్నారట. 'అలస్యంజేస్తే ఏలాగండి?' అని అడిగితే, తమపై ఫిర్యాదు చేసుకోమని పరిహాసంగా మాట్లాడుతున్నారట. పోస్టలుసూపరింటెండెంటుగారూ కొంచెం విచారిస్తారా?

* * *

కురిచేడు రైల్వేస్టేషన్ అభివృద్ధి

రైల్వే కోపరేటివ్ కమిటిసభ్యులు శ్రీ సారెపు దశరధరామరెడ్డిగారి కృషితో, కురిచేడు రైల్వేస్టేషను ప్లాటుఫారము 400 చదరపు గజములు అభివృద్ధిపరచి పెంచుటకు యిటీవల విజయవాడలో గతనెల 30 తేది సమావేశమైన కమిటీలో తీర్మానించబడింది. యిట్లాగే గూడ్సు షెడ్డు, ప్యాసింజరు షెడ్డు అభివృద్ధి పరచి పుణ్యం గట్టుకొన ప్రార్థన.

—మహానంద.

గాదె బలరామమూర్తి & కో.,

కలప వర్తకులు - నిడుబ్రోలు

—— స్థాపితం : 1943 ——

టేకు, యేగిశ, మద్ది, మైసూరు రోజువుడ్, తదితర కలపసామానులు - బాదా, బొంగు దొరకును. క్విక్ బ్రాండు - రెడిజలెక్ రాతి - రాజామార్కు మాంగుళూరు పెంకులు దొరకును. హ్యారక సామానులు సరసమైన ధరలకు విక్రయించబడును. ఒకసారివచ్చిన మీకే తెలియగలదు.

—మేనేజింగ్ పార్ట్నర్:- గాదె కోటేశ్వరరావు.

పాత్రుడుగారి బాలసంజీవిని (రిజిస్టర్డు)


పిల్లల లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధులను నివారించును

డాక్టర్ పిల్లా పాపయ్యపాత్రుడు అండ్ బ్రదర్స్

19, దక్షిణమాడవీధి - మైలాపూరు - మదరాసు-4. ఫోన్ నెం. 71354 రు.

బ్రాంచి:- 7, సారంగపాణికోవిల తూర్పువీధి - కుంభకోణము.

అన్ని మందులషాపులలోను దొరకును



నర్సరావుపేట సబ్‌కోర్టులో

గుంటూరు సబ్‌కోర్టుఫైల్

O. S. 52 of 1957. E. P. 43 of 1958.

మన్నవ లింగయ్య ... —వాది.

బొడ్డపాటి పుల్లయ్య —ప్రతివాది.

యీ కేసులో యీ క్రింద వివరించబడిన ప్రతివాది తా॥ స్థిరాస్థి 16–10–58 తేదిన పై కోర్టువారియెదుట వేలము జరుగును.

గుంటూరు డిస్ట్రిక్టు, చిలకలూరిపేట సబ్ డిస్ట్రిక్టులో చేరిన తిమ్మాపురం గ్రామములో ప్రతివాది తాలూకు యీ లను గాలోవు ఆస్థి వివరము:-

(1) డి. నె 289 రు, రూ. 45–7–0 లు శిస్తు గల యు 13–85 ట్లు శేరీ మెరక భూమికి హద్దులు:- [తూ] ప్రతివాది [ద] పావులూరి వెంకయ్యవగైరాలు [ప] డొంక [ఉ] పావులూరి వీరయ్యవగైరాలు. పై నాలుగు హద్దుల లోనియున్న యు 13–85 ట్లు శేరీ మెరకభూమి సర్కారుపాట రూ. 10,000/- లు.

(2) డి. నె. 290 ర, రూ. 2–12–8 లు శిస్తుగల యు 0–86 ట్లు శేరీ మెరక భూమికి హద్దులు:- [తూ] ప్రతివాది కొలం [ద] పెద్ద బ్రహ్మయ్య వగైరాలు [ప] ప్రతివాది [ఉ] పావులూరి వీరయ్య వగైరాలు. పై నాలుగు హద్దులలోవున్న యు 0–86 ట్లు శేరీ మెరకభూమి సర్కారుపాట రూ. 1000/- లు.

(3) డి. నె 114 రు B సర్వే రూ. 10–6–8 శిస్తుగల యు 4–22 ట్లు శేరీ మెరక భూమికి హద్దులు:- [తూ] గొట్టిపాటి వెంకటేశ్వర్లు గారి భూమి [ద] ముద్దన వెంకటేశ్వర్లుగారి భూమి [ప] డొంక [ఉ] ప్రతివాది. పై నాలుగు హద్దులలోగాయున్న యు 4–22 ట్లు శేరీ మెరక భూమి. సర్కారు పాట రూ. 4000/- లు.

(4) డి. నె 47 రు A రూ. 14–7–0 లు శిస్తుగల యు 4–39 ట్లు శేరీమెరక భూమికి హద్దులు:- [తూ] ప్రతివాది భూమి [ద] ప్రతివాదిభూమి [ప] డొంక [ఉ] ప్రతివాది భూమి. పై నాలుగు హద్దులలోగా యున్న యు 4–39 ట్లు శేరీమెరక భూమి. సర్కారు పాట రూ. 4000/- లు.

(5) డి. నె 114-A/A రు రూ. 5-1-4 లు శిస్తు గల యు 2–8 ట్లు శేరీమెరక భూమికి హద్దులు:- [తూ] ప్రతివాదిభూమి [ద] ప్రతివాదిభూమి [ప] డొంక [ఉ] కల్లె (మాదిగ). పై నాలుగు హద్దులలోగావున్న యు 2–8 ట్లు శేరీ మెరకభూమి. సర్కారుపాట రూ. 2000/-

—యస్. యస్. యస్. సోమయాజులు,
వాదితరఫు అడ్వొకేటు.

విశాఖపట్నం డి॥ ము॥ కోర్టులో

O. S. 440 of 55 E. P. 490 of 58.

The Commissioner M. C. Anakapalli —D. H – Plaintiff.

బొడ్డేడ వెంకటరమణ —J. D-Defendant.

నోటీసు:- యీ కేసులోని ప్రతివాదిపైన పొందిన డిక్రీఅమలుపైకం రూ. 35–3–6 లు దరమిలా వడ్డీ ఖర్చులతోసహా వసూలు చేయు నిమిత్తం ప్రతివాది తా॥ అసెస్మెంటు 104/13 డోర్ నె 63 రు గల స్థిరాస్థి వేలంవేయించుటకు అమలు దాఖలు చేయగా సదరు వేలము 15–10–58 తేదీకి వాయిదా వేయించినారు. గనుక ఆరోజు పగలు 11 గం॥కు పై కోర్టువారి యెదుట యీలము పాడుకొనవచ్చును.

—పి. రామారావు - వాదిఅడ్వొకేటు.

జమీన్‌రైతు చందా

1 సంవత్సరమునకు	రూ. 10–0–0
6 నెలలకు	5–0–0
విడి ప్రతి	0–3–0

★★★ పదయాత్ర ★★★

(5-వ పేజీ తరువాయి)

ఆత్మకూరు పదయాత్ర

నెల్లూరు జిల్లాలోగూడ ఆత్మకూరు తాలూకాలోను, కోవూరు తాలూకాలోను జిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ అనం సంజీవరెడ్డి నాయకత్వాన కాంగ్రెసు పదయాత్రలు విజయవంతంగా నిర్వహించబడినవి.

ఆత్మకూరు తాలూకాలో కామిరెడ్డిపాడు నుండి, 2 తేది ఉదయం ప్రభాతభేరితో పదయాత్ర ప్రారంభమైంది. శ్రీ సంజీవరెడ్డితోటి శాసనసభ్యులు శ్రీ అల్లం కృష్ణయ్య, జిల్లా హరిజనసేవా సంఘాధ్యక్షులు శ్రీ ఏనుగ పట్టాభిరామరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ అల్లంపాటి గంగిరెడ్డి పదయాత్రలో పాల్గొన్నారు. అవూరి హరిజనపాలెంలో కమ్యూనిటీ బావికి, సహకార పరపతిసంఘానికి జిల్లా కాంగ్రెసు కార్యదర్శి ప్రారంభోత్సవం చేశారు. హరిజనులచే దేవాలయ ప్రవేశం జరిపించారు. తర్వాత వత్తలపల్లికి వెళ్లి బహిరంగసభలో శ్రీ సంజీవరెడ్డి, అల్లం కృష్ణయ్య, పట్టయ్య గాంధీజీ ఆశయాలను గురించి ఉపన్యసించారు. ఆ గ్రామంలో సహకార పరపతిసంఘానికి శ్రీ సంజీవరెడ్డి ప్రారంభోత్సవం చేశారు. పిమ్మట ముస్తాపురం చేరారు. అక్కడకూడా సహకార పరపతిసంఘానికి శ్రీ సంజీవరెడ్డి ప్రారంభోత్సవం చేశారు. మధ్యాహ్నం మంచాలపల్లెకు వెళ్లి, జిల్లా కాంగ్రెసు కార్యదర్శి, అవూరి మాగాణి భూములవద్దకు వెళ్లే జాతీయసేవా కేంద్రమువారిచే నిర్మింపబడనున్న బాటించి రోడ్డును ప్రారంభించారు. ఆరోడ్డు నిర్మాణంలో శ్రీజల విరాళంగా గ్రామస్తులనుండి రు. 1000/- వసూలుచేశారు. తర్వాత ఉప్పలపాడుచేరి హరిజనపాలెం సందర్శించి ఒక సహకార పరపతిసంఘాన్ని ప్రారంభించారు. కమ్మవారిపల్లి, కంభంపాడు గ్రామాలకుకూడ వెళ్లి ఆ రెండుగ్రామాల్లో రెండు సహకార పరపతిసంఘాలను ప్రారంభించారు. కడపట సోమశిలచేరి, క్రొత్తగా నిర్మింపబడుచున్న పూరిబావిని పరామర్శించి వచ్చారు. పిమ్మట సోమేశ్వరుని ఆలయంచేరి, దేవునికి పూజలుసల్పి వచ్చారు.

—కాంగ్రెసువాలా.

కోవూరు పదయాత్ర

ఈ నెల 5తేది జిల్లా కాంగ్రెసు కార్యదర్శి ఆధ్వర్యమున కోవూరు తాలూకాలో గూడ మరొక కాంగ్రెసు పదయాత్ర కార్యక్రమం నిర్వహించబడింది. శ్రీయుతులు ఏనుగ పట్టయ్య, సన్నపరెడ్డి చంద్రశేఖరరెడ్డి, బుర్లా రంగారెడ్డి, యం. బాలసుబ్రమణ్యం, కోడూరు శ్రీనివాసులురెడ్డి, శివారెడ్డి శేషురెడ్డి (కవి) యం. హరిశ్చంద్రారెడ్డి, ఖాదీబండార్ సత్యనారాయణగారలు పదయాత్రలో పాల్గొన్నారు. కోవూరు తాలూకా పదయాత్రదళం, ఇనమడుగు, లేగుంటపాడు, పేరూరుఖండ్రిగ, పేరూరు, మోడేగుంట గ్రామాలలో పర్యటించి, రు. 270/-ల మేర ఖాదీ హుండీలను విక్రయించి, హరిజనవాడలను సందర్శించి, వారి కష్ట నిష్ఠురాలను, రైతుల పరిస్థితిని విచారించారు.

మొదట ఈ పదయాత్రి దళానికి ఇనమడుగులో శ్రీ దువ్వూరు జానకిరామరెడ్డి, రోగిరెడ్డి గారలు స్వాగతమిచ్చారు. ఆ గ్రామంలో చేనేత పారిశ్రామిక సహకార సంఘాన్ని, హరిజనవాడలను దర్శించారు. హరిజనులు తమకు నివేశనస్థలాలు కావాలని అర్థించారు. పిమ్మట లేగుంటపాడుకు నడచివెళ్లారు. శ్రీ శివారెడ్డి శేషురెడ్డి, వారి కాంగ్రెసు సంతానము, ముంగమూరు బలరామరెడ్డిగారలు ఎదురేగి స్వాగతమిచ్చారు. స్థానిక రైతులను పరామర్శించి, తర్వాత హరిజన పాలెమునకువెళ్ళి యిటీవల కమ్యూనిస్టుల హింసకు గురయిన శ్రీ పచ్చిపల్లి బుజ్జయ్య యింటికివెళ్ళి వారిని పరామర్శించివచ్చారు. హరిజనుల కష్ట నిష్ఠురాలను విచారించారు. తరువాత యాత్రాదళం పేరూరుఖండ్రిగ చేరగానే, గ్రామస్తులు మంచినీటి బావిని త్రవ్వించమని కోరారు. ఆటుపిమ్మట పేరూరు హరిజనవాడను సందర్శించారు. హరిజనులు తమకు యిండ్లస్థలాలు, చెరువుల్లాలు కావాలని కోరారు. నాయకులు వాటి విషయం కృషి చేస్తామని హామీ యిచ్చారు. కడపట మోడేగుంట వెళ్ళగా శ్రీ దేవర్ల రామరెడ్డిగారు, జిల్లా కాంగ్రెసు సభ్యులు శ్రీ చంగయ్య యాత్రాదళానికి స్వాగతమొసగారు. ఆ గ్రామంలో రైతులకు ఖాదీ హుండీలను విక్రయించారు.

—మా. వి.

కనిగిరి పదయాత్ర

కనిగిరి మండల కాంగ్రెసుసంఘంకూడ పదయాత్రను నిర్వహించింది. శ్రీయుతులు ఏల్చూరి సంగయ్య (మం. కాం. అధ్యక్షుడు), బి రామసుబ్బారెడ్డి, బి. వి. కొండయ్య, బి. ఆంజనేయులు, నీలిశెట్టి చెన్నకేశవులు, జి. వెంకటసుబ్బయ్య, అప్పల శ్రీనివాసులు, మాకినేని కొండయ్య, ఆర్. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. శంకవరం హరిజనపాలెం, చింతలపాలెంగ్రామాలు పర్యటించి, 250 మంది కాంగ్రెసు ప్రాథమిక సభ్యులను చేర్పించారు. శంకవరం హరిజనులు మంచినీటి బావిని త్రవ్వించమనికోరారు. చింతలపాలెం గ్రామస్తులు మంచినీటిబావిని రిపేరుచేయించమని, గ్రంథాలయాన్ని స్థాపించమని, వ్యవసాయానికి విద్యుచ్ఛక్తివసతి కల్పించమని విజ్ఞప్తి చేశారు.

—వై. సంగయ్య,
కనిగిరి మం. కాం. అధ్యక్షులు

గాంధీ జయంత్యుత్సవాలు

నెల్లూరులో

కాపువీధి పాఠశాలలో శ్రీ అప్పల ఆంజనేయులుగా రధ్యక్షతన గాంధీ జయంత్యుత్సవం జరిగింది. అధ్యక్షులు, న్యాయవాది శ్రీ యస్. పురుషోత్తమరావుగారలు గాంధీజీ జీవితవిశేషాలు, ఆశయాలను గురించి వివరించారు. హెడ్మాస్టరు శ్రీ శేషగిరిరావు వందన సమర్పణంచేశారు. బాలబాలికలకు మిఠాయి పంచబడింది.

* * *

వెలగపాడులో

శ్రీ అప్పల ఆంజనేయులు పంపినమిఠాయి పాలపాడి, చక్కెరను ఆత్మకూరుతాలూకా వెలగపాడులో గాంధిజయంతి సందర్భమున, ఉపాధ్యాయులు పిల్లలకు పంచారు.

—గ్రామాభ్యుదయసంఘం.

* * *

మారెళ్లలో

శాసనసభ్యులు శ్రీ దిరిశాల రమణారెడ్డి పర్యవేక్షణలో, దర్శి తా॥ మారెళ్ళగ్రామంలో గాంధిజయంతి జరిగింది. గాంధీజీ చిత్రపటం ఘనవీధుల్లో పూరేగించబడింది. గాంధీగీతముల ఆలాపనము, సూత్రయజ్ఞము నిర్వహించబడినవి. శ్రీ రమణారెడ్డిగా రధ్యక్షతన జరిగిన బహిరంగసభలో, స్థానిక హెడ్మాస్టరు శ్రీ ఆంజనేయులు, చుండి వెంకటరమణారెడ్డి, మోహనరావు, రామచంద్రారెడ్డి, చంద్రయ్య, సుబ్బారెడ్డి, రంగయ్య, శామ్యూయెల్ గారలు గాంధీజీ జీవిత విశేషాలను, ఆశయాలను గురించి వుపన్యసించారు.

—పి. సి. యస్. ప్రకాశరావు.

* * *

ముదివర్తిలో

2 తేది ఉదయం పాఠశాల ఉపాధ్యాయులు, బాలబాలికలు, జాతీయ గీతములు పాడుచూ, గాంధిజీ చిత్రపటమును పూరేగించారు. నాటి సాయంత్రం డాక్టరు వీరయ్యగారధ్యక్షతన జరిగిన బహిరంగసభలో, ముదివర్తిపాలెం హిందీపండితులు శ్రీ కోటేశ్వరరావుగారు గాంధిజీ జీవితవిశేషాలను గురించి వుపన్యసించారు. అధ్యక్షులు, పాఠశాల అభివృద్ధిని శ్లాఘించారు. అవూరి వుపాధ్యాయులలో నొకరైన శ్రీ ధరణికోట సుబ్రహ్మణ్యం గారు అనాధ పిల్లలిద్దరికి పుస్తకాలను, పలకలు లేని పిల్లలకు పలకలను బహూకరించారు. పిల్లలకు తినుబండారములు పంచబడినవి.

—టి. సి. వెంకటసుబ్బయ్య.

గవర్నరు కార్యక్రమము

(8-వ పేజీ తరువాయి)

బలరెడ్డి గారి పొలంలో– యం. టి. బ్రదర్సు సుం. పెంచలయ్యశెట్టి వగైరా నెల్లూరు ట్రాక్టరు కంపెనీలు, ఆధునాతన యాంత్రిక వ్యవసాయ పద్ధతుల ప్రత్యక్ష ప్రదర్శనాన్నిచ్చినవి. వందలకొద్దీ రైతులు, కలెక్టరు శ్రీనివాసాచారి, వ్యవసాయశాఖ డిప్యూటి డైరక్టరు శ్రీ వి. రామారావు ప్రభృతులు యీ ప్రదర్శనాలను శ్రద్ధతో తిలకించారు. ఈ సందర్భంలోనే కేంద్రప్రభుత్వ నిర్దేశిత 'రాబి పంట' కార్యక్రమానికిగూడా కలెక్టరు ప్రారంభోత్సవం జరిపారు. ఆహార సమస్యా పరిష్కారంలో ప్రభుత్వంతో సహకరించవలసిందిగా రైతులకు విజ్ఞప్తిచేశారు. వ్యవసాయశాఖ డిప్టిడైరక్టరు శ్రీ రామారావు వ్యవసాయంలో ఆధునిక పద్ధతులను చేపట్టవలసిందిగా రైతులను కోరారు. కౌన్సిల్ సభ్యుడు శ్రీ బెజవాడ పాపిరెడ్డి, డి. యస్. రెడ్డి, వల్లూరు దశరధరామయ్య ప్రభృతులుగూడా వుపన్యసించారు. జిల్లా వ్యవసాయశాఖాధికారి శ్రీ బి. సత్యనారాయణగారు వచ్చినవారికి ధన్యవాదములర్పించారు.

—మా. వి.

స్వర్గీయ అడపాల వెంకటకృష్ణారెడ్డి

చం॥ హృదయము విన్నబోవ, రస
  నేంద్రియ మా యమృతంబులొడ్డ: చెం
పాదవ సృజించెధాత, కల
  పోయెగ, మా యడపాల కృష్ణునిన్
ఆదియటు గానిచో మనము
  నందలి మెత్తదనంబు వాక్కులన్
బదపడి తీపియొగాగలుగు
  భాగ్యమదేమిటనయ్యొ నెయ్యెడన్.

తే॥గీ॥ మోమునదమ్మిని కుంకుమ బొట్టలంటి,
చిలుగవులోల్కు గన్నులు చేవురింప
ధవళ వస్త్రమ్ములందాల్చి తవరునిమ్ము
నాదరేబోమింక, మిత్రమా! చూడబోము

—ప్రొఫెసర్ ఆంజనేయ

గూడూరు వార్తలు

*** మా విలేకరి ***

మైకా మార్కెట్‌లో మాంద్యం

సాలుగైదు నెలలనుండి కాచేజ నదరగా ఉన్న మైకామార్కెట్టు యిటీవల మరీ మందగించి నానాటికి తీసికట్టు నాగంభొట్లు అన్నట్లయింది. ఎగుమతి స్తంభించి పోవడంతో మైకామీద ఆధారపడివున్న పన్నవారందరి పని అరమూరుగా వున్నది. దీనికితోడు మూలిగేనక్కమీద తాటికాయ అన్నట్లు, రాష్ట్రప్రభుత్వం ఇటీవలతెచ్చిన మైకాచట్టం కూడా ఇప్పుడే అమలులోకి వస్తున్నది. విదేశాలలోని మైకావ్యాపారులవద్ద నిల్వలు బాగావున్నవని, సాలుగైదు నెలలవరకు మార్కెట్ పరిస్థితి మెరుగుకాకపోవచ్చునని విషయజ్ఞులు అభిప్రాయపడుచున్నారు. కనీసం 1958 సంవత్సరాంతంవరకు యిప్పటి పరిస్థితిలో మార్పు రాకపోవచ్చునంటారు.

* * *

మిలాడినబి

గత 28 తేది గూడూరు పెద్దపీర్లచావడిలో మహమ్మదీయుల పండుగ మిలాడినబి కార్యక్రమం జయప్రదంగా జరిగింది. పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ ఆర్. ఏ. అన్సారి సాటి కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. మద్రాసు న్యూ కాలేజి ప్రిన్సిపాల్ మూలానామాల్వీ పయ్యద్ అబ్దుల్ వాహబ్ సాహెబ్ బొఖారి గారు, మహమ్మద్ పవిత్రను గురించి, ప్రజాబాహుళ్యానికి సుబోధకమగునట్లుగా ఉపన్యసించారు.

* * *

పాత "కే. డి." అరెస్టు

గత 26 తేది సాయంత్రం గూడూరు బస్ స్టాండులో, ఒక క్రొత్తవ్యక్తి తారట్లాడుతూ, గుంపులోజొరబడి, ఒక ప్రయాణీకుని జేబు కత్తిరిస్తుండగా, గూడూరు సబ్ యిన్‌స్పెక్టరు శ్రీ ఏ. వి. రమణయ్య అతనిని పట్టుకొని అరెస్టుచేశారు. ఈవ్యక్తి, పూర్వం ఆరుసార్లు శిక్షించబడ్డ కడపజిల్లా దుమ్మిరెడ్డిపల్లె వాస్తవ్యుడు షేక్ ఖాదర్ ఉరఫ్ బొయ్యలఖాదర్ హుసేన్ అను పాత "కే. డి." అని తెలిందట. ఇతనిపై క్రి.ప్రా. కోడ్ 110 సెక్షన్ క్రింద పోలిస్ చర్యలుతీసుకోగలదని తెలుస్తున్నది.

* * *

కొడవలితో దౌర్జన్యం

గత 26 తేది ఉదయం, గూడూరు యస్. ఆర్. ఏ. టాకీసు సమీపంలోని పంటచేలల్లో, వీరారెడ్డిపల్లె వాస్తవ్యుడు సాలి బల్లయ్య అను 16 ఏండ్ల యువకుడు కొడవలితో పచ్చిగడ్డి కోస్తూవుండగా, ఆ భూమి కాపలాదారు యానాది తోగరిమూడి వెంకటయ్య, గడ్డి కోయవద్దని ఆక్షేపించగా, బల్లయ్య తనచేతిలోని కొడవలిని విసరివేసాడనీ, దానితో వెంకటయ్య చేతిబొటనవ్రేలు తెగి, అతని రొమ్ముమీద గుచ్చుకొని అతను గాయపడ్డాడని, ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడని తెలుస్తున్నది. బల్లయ్య పోలీసుకు దిక్కుతుండా, పరారీలో వున్నాడట.

* * *

గూడూరు స్టేషన్‌కు రైళ్ల రాకపోకలు

అక్టోబరు 1 తేదినుండి గూడూరు స్టేషన్‌కు రైళ్ల రాకపోకల వివరాలను యీ దిగువ యిస్తున్నాము.

		ఉత్తరం పోయేవి రాక	ఉత్తరం పోయేవి పోక		దక్షిణం పోయేవి రాక	దక్షిణం పోయేవి పోక
1. విశాఖపట్నం–మద్రాసు పార్సిల్ ప్యాసింజరు.	రా.	3–18	3–48	రా.	11–42	12–4
2. విజయవాడ–మద్రాసు ప్యాసింజరు.	మ.	1–30	1–55	సా.	6–25	6–35
3. ఢిల్లీ ఎక్స్‌ప్రెస్	మ.	12–40	1–00	మ.	12–28	12–48
4. ఢిల్లీ జనత	మ.	2–25	2–40	ఉ.	10–35	10–55
5. మద్రాసు–ఢిల్లీ ఏర్‌కండిషన్డ్ ఎక్స్‌ప్రెస్	రా.	7–15	7–25	రా.	7–08	7–18
6. రేణిగుంట–బిట్రగుంట ప్యాసింజరు		—	సా. 5–30	ఉ.	9–20	9–40
7. హౌరా మెయిల్	రా.	10–00	10–15	రా.	4–22	4–37
8. మద్రాసు–విశాఖపట్నం ప్యాసింజరు	రా.	10–48	11–03	ఉ.	6–23	6–38

		గూడూరుకు వచ్చేవి రాక		గూడూరునుండి పోయేవి పోక
1. రేణిగుంట–గూడూరు ప్యాసింజరు (పి. 1)	రా.	3–10		—
2. ఆర్కోణం–గూడూరు ప్యాసింజరు (పి)	రా.	9–10	ఉ.	7–00
3. ఆర్కోణం–గూడూరు ప్యాసింజరు	మ.	3–00		—
4. రేణిగుంట–గూడూరు మిక్స్‌డ్	ఉ.	10–45	రా.	7–00
5. గూడూరు–మద్రాస్ ప్యాసింజరు (పి)		—	మ.	1–00

గమనిక:— ఏర్‌కండిషన్డ్ ఎక్స్‌ప్రెస్‌లో I, II తరగతులవారే ప్రయాణం చేయవచ్చును. III తరగతి యిందులో లేదు. మద్రాసునుండి ఢిల్లీకి, సోమ, శుక్రవారములలో వారానికి రెండురోజులు ప్రయాణం చేయవచ్చును.



శ్రీ ఎన్. నారాయణరావు

బి.యస్‌సి.,డి.యం.ఐ.టి (ఎలక్ట్రానిక్స్)

వాషింగ్టన్ విశ్వవిద్యాలయంలో పరిశోధన నిమిత్తం వీరు అమెరికాకు పోయిరి. వీరు ఇందుకూరుపేట, శ్రీ జొన్నలగడ్డ జగన్మోహనరావుగారి బావమరదులు.

క్రొత్తపంచాయతీల ఎన్నికలు

సూళ్లూరుపేట తాలూకాలో కొన్ని పల్లెలను గ్రూపుగాచేసి పంచాయితీలుగా నెలకొల్పటంతో, కక్షలు బయల్దేరుతున్నవి.

గత 27 తేది జరిగిన కారిజాత పంచాయతి అధ్యక్షుని ఎన్నికకూడ ఆశ్చర్యకరంగా జరిగిందట. ప్రారంభంలో శ్రీ జయరాంరెడ్డిగారు అధ్యక్షులుగా ఎన్నిక కావలసి వుండెను. కాని అకస్మాత్తుగా శ్రీ బాబురెడ్డిగారు అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. ఒక హరిజన సభ్యుడు పోటీచేసి ఓడిపోయాడు. గత 24 తేదీన తడ పంచాయితీ అధ్యక్షుని ఎన్నిక జరిగింది; శ్రీ అంగిటి వెంకటకృష్ణయ్యశెట్టి అధ్యక్షులుగా ఎన్నుకొబడ్డారు. తడ ఖండ్రిగ పంచాయితీ అధ్యక్షులుగా శ్రీ డి. పెరుమాళ్ రెడ్డి ఎన్నుకొబడిరి.

గత 27 తేది తడ బజారులో జరిగిన సోడాబుడ్ల కొట్లాట, పై పంచాయతీ ఎన్నికల పర్యవసానం ద్రిష్టిపరిహారమని విషయజ్ఞుల అభిప్రాయం. ఇది నిజమో కాదో ఆ దేవునికే తెలియాలి!

* * *

కారు ప్రమాదం

ఈ నెల 5 తేది విజయవాడనుండి మద్రాసుకు పోతుండిన యన్. యస్. మోటారు కంపెనీవారు యం.యస్.పై. 3382 నెంబరు కారు, కోటపోలూరు-చిల్లకొద్దు సమీపంలో, స్టీరింగ్, ఆర్మ్ రాడ్డులు డ్రైవర్ స్వాధీనం తప్పినందున, ఫల్టీకొట్టుచూ, ప్రక్కనున్న కాళంగినదివాగులోపడి, ప్రమాదానికి గురయి, కారులోని 6 మందికి కొద్దిపాటి గాయాలు తగిలి, ప్రాణాపాయంనుండి తప్పించుకున్నారని తెలుస్తున్నది. డ్రైవర్ అంజనేయులుకుమాత్రం కొంచెం బలమైనగాయాలు తగిలినవట. ఎన్నో ఫల్టీలుకొట్టి 40 అడుగుల లోతు యిసుకవాగులో పడినప్పటికీ, కారులోని ప్రయాణీకులు ప్రాణాపాయంనుండి తప్పించుకోవడం దైవికమనే భావించవలసి వుంటుంది.



ఆంధ్ర సుప్రసిద్ధ గర్భశయరోగ నివారిణి

కేసరికుటీరం ప్రైవేట్ లిమిటెడ్ రాయపేట, మద్రాసు-14.

ఆంధ్రప్రదేశ్‌కు ఏజంట్లు:- సీతారామ జనరల్‌స్టోర్సు ఏజెన్సీస్ విజయవాడ - సికిందరాబాదు.

గురజాల డి॥ ము॥ కోర్టులో

O. S. 25 of 1956. E. P. 1 of 1957.

బూరుగుల కామయ్య —వాది.

కొప్పరాజు కొండలరావు వగైరాలు —ప్రతివాదులు.

గుంటూరుజిల్లా - పల్నాటి తాలూకా క్రోసూరు గ్రామములో యీలము కావలసిన ఆస్థివివరము:-

(1) డి. నె 137 వ రూ. 9–13–0 లు శిస్తుగల యె 8–72 లో పడమరపంపుకు హద్దులు: [తూ] కొప్పరాజు గురుచంద్రశేఖరరావు [ద] కాచినప్పు పున్నయ్య [ప] వెలమకన్ను సుబ్బారావు [ఉ] కొప్పరాజు గురుచంద్రశేఖరరావు. యీమధ్య వుండబడిన యె 1–75 సెంట్లు. సర్కారుపాట రూ. 500/- లు.

(2) డి. నె 137 వ, యె 8–72 ట్లు, డి. నె 138.1 వ యె 0–96 ట్లు డి. నె 139.2 వ యె 0–58 ట్లు. వెరశి:- యె 10–26 ట్లులో [తూ] అందుకూరు డొంక [ద] కొప్పరాజు వీరభద్రయ్య [ప] కొప్పరాజు గురుచంద్రశేఖరరావు [ఉ] ముసలూరి కోటయ్యభూమి. యీమధ్య వుండబడిన యె 2–50 ట్లు. శేకిమెరక. సర్కారుపాట రూ. 500/- లు.

యేలము 12–11–58 తేది.

—జె. జానకిరామారావు,
వాదితరపు అడ్వకేటు.

సునంద స్పెషల్ అంబరు వత్తులను

ఎల్లప్పుడు వాడి, వాటి నిజమైన ఆనందమును పొంది మమ్ము అభినందించండి

అన్నిచోట్ల దొరకును.

సునంద అగర్‌బత్తీ ఫ్యాక్టరీ 1820, అక్బర్‌రోడ్డు - మైసూరు

పిఠాపురం శర్మగారి తేలుమందు (రిజిష్టర్డు)

15 నిమిషములలో గుణము - 24 బిళ్లల సీసా రూ. 1–50. ఖర్చులు వేరు.

తేలుమందు డిపో - తణుకు పశ్చిమగోదావరిజిల్లా

పసిరికలు - - కామెర్లు

భయపడపనిలేదు

*

డాక్టరు సి. రామయ్యంగారు, రంగనాయకులపేట – నెల్లూరు.

కాలేజీవిద్యార్థుల సమ్మె

(మొదటి పేజీ తరువాయి)

నష్టాన్ని చూపి, దానిని పూడ్చుటకు యితర మార్గాలు చేస్తే, జీతాలను తగ్గించుటకు తమకు అభ్యంతరంలేదని చెప్పారని తెలుస్తున్నది. వారి సంప్రతింపులు అంతటితో ఆగిపోయినవి. వారు తిరుగా విద్యార్థులను పిలిపించి పరిష్కారానికి ప్రయత్నించడం గాని - విద్యార్థులు వారిదగ్గరకు పోవడంగాని జరుగలేదు. మస్తా రెడ్డిగారు మాత్రం మరలా హైదరాబాదు పోయారు.

సమ్మెవల్ల ఏమీ తెలియపోగా, యింకా బలంగా వుండుటకు కాలేజీలు యిద్దరు విద్యార్థులు 8 తేది వుదయంనుండి కాలేజీ గేటువద్ద నిరాహారదీక్ష బూని పడుకొని యున్నారు. వీరిలో ఒకరు బి. ఏ. విద్యార్థి ఏ. వెంకటేశ్వర్లు; మరొకరు ప్రీ యూనివర్సిటీ విద్యార్థి బొటుకు వెంకటేశ్వర్లు.

సమ్మెలో విద్యార్థులందరూ స్వచ్ఛందంగా పాల్గొంటున్నారా లేక నిర్బంధంతో కాలేజీకి పోలేకపోతున్నారా అంటే, విద్యార్థుల పికెటింగు తీవ్రంగా వున్నట్లే కనుపిస్తుంది.

8 తేది తన హాస్టలులో ప్రత్యేక స్కాలర్ షిప్పు పొందుతుండే విద్యార్థులను కాలేజీకి తీసుకవస్తానన్నందుకు శ్రీ ఏనుగ పట్టాభిరామరెడ్డిగారిపట్ల సమ్మె చేస్తున్న విద్యార్థులు అసభ్యంగా ప్రవర్తించారట. 9 తేది పట్టయ్య తన విద్యార్థులను వెంటబెట్టుకొని వచ్చారు గాని, రాజీ ప్రసక్తి వున్నందున తిరిగి పోయారు.

కాలేజీలో స్కాలర్‌షిప్పు పొందే విద్యార్థులు 140 మంది వున్నారట. ఈ సమ్మె వీరికి తీరని అపకారిగా పరిణమిస్తుంది.

9 తేది కొందరు పత్రికా ప్రతినిధులు, పౌరులు విద్యార్థులమధ్య, మేనేజిమెంటువారి మధ్య సామరస్యానికై కృషిచేశారు. కాలేజీ కమిటీ కార్యదర్శి శ్రీ ఏనుగ సుందరరామరెడ్డిగారితో వీరు సంప్రతించగా, తాను త్వరగా కమిటీ సమావేశాన్ని ఏర్పాటుచేసి, యీ విషయాన్ని కమిటీముందుపెట్టి జీతాల తగ్గింపుకు హృదయపూర్వకంగా ప్రయత్నించగలనని, తగ్గించాలనేదే తన అభిప్రాయమని, కమిటీవారు తన సూచనను ఆమోదించనప్పుడు తాను కమిటీనుండి వైదొలగగలనని చెప్పారు. కాలేజి అధ్యాపకులు తమ జీతాలలో నూటికి పదివంతులు తగ్గించుకుంటూ వుంటున్నారని, వారందరూ అంగీకరిస్తే విద్యార్థులజీతాలు తగ్గించడం సులభమౌతుందనికూడా వారన్నారు. చెంగన్నగారు జీతాల తగ్గింపుకు తన అనుకూలతను కనబరిచారు. ఆన్సారీగారుగూడా తగ్గింపుకు సుముఖత చూపారట. కార్యదర్శి యిచ్చిన హామీపై గౌరవముంచి సమ్మె వుపసంహరించుకోవలసిందిగా విద్యార్థులకు సలహాచెప్పారుగాని, వారు పట్టు విడువనందున, మధ్యవర్తులు చేసిన ప్రయత్నం విఫలమైంది. కమ్యూనిస్టు శాసనసభ్యుడు శ్రీ యుల మంద రెడ్డి వగైరాలుగూడా సుందరరామిరెడ్డిగారిచ్చిన హామీపై సమ్మె విరమించడం బాగుంటుందని అభిప్రాయపడినట్లు తోచింది.

ఇప్పుడు సమ్మె విరమించి, కమిటీవారు ఏమీ చేయనప్పుడు తిరుగా సమ్మె చేయడం సాధ్యపడేపనిగాదని, విద్యార్థులందరూ జీతాలు కట్టేస్తారని, దానిని తాము ఒప్పలేమని విద్యార్థులు భయం వెలిబుచ్చారు. ఇది వారి ఐక్యతాన్ని, ఆ సమ్మెకు విద్యార్థులందరూ స్వచ్ఛందంగా సహకరించడంలేదనే దాన్ని వ్యక్తపరుస్తుంది.

సమ్మెకు అన్ని విద్యార్థి సంఘాలూ సహకరించి పనిచేస్తున్నా, చేరకేవలవారి సంఖ్య హెచ్చుగా కనుపిస్తుంది. సమ్మె ప్రారంభించే నాడు ఎట్లున్నా, యిప్పుడు పరిస్థితి కమ్యూనిస్టేతర విద్యార్థుల చేయిదాటి పోయిందేమో నని అంటున్నారు. జిల్లాలోని యితర ప్రాంతాలనుండి వచ్చిన కమ్యూనిస్టు విద్యార్థులు ఎక్కువగా కనుపిస్తున్నారు. కమ్యూనిస్టు శాసనసభ్యులు, నాయకులు కాలేజీ పరిసరాలను వదలడంలేదు.

కాంగ్రెస్ నాయకులుమాత్రం యీ సమ్మె విషయం పట్టించుకోలేదు. కనీసం విద్యార్థులతో సంబంధమున్న జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి ఆనం సంజీవరెడ్డిగారైనా జోక్యం కల్గించుకొని సమ్మెను నివారించి వుండవలసింది. వెయ్యిమంది కాలేజీ విద్యార్థుల సమ్మెను మాన్పించి, సమరస పరచడం పద యాత్రకంటే ముఖ్యంగదా!

పదిరోజులుగా సమ్మె జరుగుతుంటే తల్లిదండ్రులుగాని, పౌరముఖ్యులుగాని ఏ జోక్యాన్ని పెట్టుకోకుండడం ఆశ్చర్యం. 9 తేదిసాయంకాలంమాత్రం పురమందిరంలో పెళ్లకూరు రామచంద్రారెడ్డిగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. ఈ సమావేశంలో ఒక కమిటీ వేయబడిందట. జీతాలు హెచ్చింపును తొలగించి, వెంటనే కాలేజీ తెరువవలసిందిగా యీ సమావేశంలో తీర్మానించారట.

కాలేజీ 9 తేది మధ్యాహ్నంనుండి కాల నిర్ణయంలేకుండా మూతబడింది. వాతావరణం యిప్పటికే చెడిపోయింది. ఇది యింకా కొనసాగడం అభిలషణీయంగాదు. కావున తక్షణం కమిటీవారు శ్రద్ధవహించి సమ్మె ముగింపుకు మార్గాలు అన్వేషించవలసివున్నది. సుందరరామరెడ్డిగారు చేసినా కాదనేవారుండరు. ఏ. సి. రావడం ఆలస్యమైతే, వీరైనా పరిష్కారానికి స్వయంగా పూనుకోవలసి యున్నది.

రాజకీయవాదులు అనవసరంగా యిందులో ప్రవేశించినందువల్ల విద్యార్థులకు అపకారం జరగడమే గాని, పరిష్కారానికేమాత్రం వుపకరించదు. కావున, విద్యార్థుల శ్రేయాన్ని, సమ్మెపరిష్కారాన్ని కోరేట్లుంటే యిందులో జోక్యంపెట్టుకోవద్దని యీ రాజకీయవాదులను కోరుతున్నాము.

సమ్మెకు నిగరంలోనే విద్యార్థులు చాల తొందరపడ్డారు. అందులో ఇలాంటి సమస్యలకు నిరాహారదీక్ష పూనడం అనుచితం. సమ్మె కొనసాగినందువల్ల జరిగేనష్టం తమకుగాని, మేనేజిమెంటుకు గాదు. ఒకసారి అరాజకత్వం, అవిధేయత విద్యార్థులలో ప్రవేశిస్తే, యిక అది శాశ్వతంగా పాతుకపోయి, విద్యార్థుల జీవితాలను నాశనం చేస్తుందనుటకు బెనారస్ యూనివర్శిటీయే సాక్ష్యం. కావున జీతాలు తగ్గించుకోవడమే ధ్యేయమైతే కార్యదర్శి ఇచ్చిన మాటమీద గౌరవముంచి, వెంటనే సమ్మె వుపసంహరించండి. ప్రతిష్ఠలకు, రాజకీయవాదుల తియ్యనిమాటలకు లోబడితే మీరే నష్టపడతారు. నెల్లూరు విద్యార్థిలోకానికింతటికీ తీరని అపకారం చేసినవారౌతారు. విజ్ఞానవంతులైన విద్యార్థినాయకులు దీర్ఘంగా ఆలోచించి సమ్మెను, నిరాహారదీక్షను విరమించి, సంప్రతింపులద్వారా తమ ఆశయాన్ని సాధించుకొనుటకు ప్రయత్నించగలరని ఆశిస్తాము.

—మా. వి.

దర్శితాలూకాలో కరువు పనులు

కొచ్చెర్లకోట దొనకొండరోడ్డు: కలెక్టరుగారి మంజూరు

చాలకాలంగా దొనకొండ ఫిర్కా గ్రామాలకు వైద్య, రహదారి సౌకర్యాలు లేవు. యీ ఫిర్కా ప్రజల యిబ్బందులను జిల్లా అధికార్ల దృష్టికితేగా నాటి జిల్లాకలెక్టరు శ్రీ మొహిబుల్లాగారు కొచ్చెర్లకోట దర్శించి అచ్చట ఒక దూరల డిస్పెన్సరీ కాంక్షను చేసివుండిరి. పోయిన సంవత్సరం కరవుతో బాధపడే యీ ప్రాంత ప్రజలకు పనివసతి కల్పించుతూ, రహదారి సౌకర్యం కొరకు దొనకొండనుండి కొచ్చెర్లకోటవరకు ఒకరోడ్డు నిర్మించవలెనని ప్రతిపాదించితిని. కలెక్టరు శ్రీ శ్రీనివాసాచారిగారు యీ ప్రాంతీయ పరిస్థితుల గమనించి దయతో యీ రోడ్డు వరకు కరవు పనులక్రింద డబ్బు కేటాయించి శాంక్షను చేసిరి. వారికి మా ధన్యవాదాలు. యీ కృషికి తోడ్పడిన వారందరికి నా ధన్యవాదాలు. ప్రజలు యీ పనికి పూర్తి సహకారం యిచ్చి తోడ్పడ కోర్తాను.

—రావిపాటి మహనంద
జిల్లా భారత సేవకసమాజ్.

జమీన్‌రైతు చందా

1 సంవత్సరమునకు	రూ. 10-0-0
6 నెలలకు	5-0-0
విడి ప్రతి	0-3-0

**** పాఠకులకు శుభవార్త ****

జగద్విఖ్యాతి గాంచిన వైద్యవిద్యా దురంధురుంట మణిప్రహ్మణ్యంగారి 'ఇండియన్ మెడికల్ హాల్' (విజయవాడ) బ్రాంచిని పురజన ప్రోత్సాహముపై నెల్లూరు రాజవీధిలో విజయదశమిన ప్రారంభించుచున్నాము. ఇచ్చట సమస్త ఆయుర్వేదమందులు, ఇంజక్షనులు సరసమగుధరలకు అమ్మబడును. డాక్టర్లకు మంచి కమిషను. —మేనేజరు.

శ్రీ రంగనాథ యాత్రా స్పెషల్

17-11-58 తేది నెల్లూరినుండి బయలుదేరును

35 రోజులు - దక్షిణదేశ, రామేశ్వర, కన్యాకుమారి యాత్ర జ్యోతి దర్శనమునకు అరుణాచలమున 5 రోజులు వుండెదము — యీ యాత్రకు స్పెషల్ షెల్ లోక్ క్యారేజి ఏర్పాటుచేయడమైనది. 3-వ తరగతి టిక్కెట్టు - రెండుపూటల భోజనముతో రు. 150/- లు. టిక్కెట్టు 1-కి రు. 25/- లు అడ్వాన్సుపంపి సీట్లురిజర్వుచేసికొనవలెను.

బ్రాంచిమేనేజరు:-
పాలేటి వెంకటరంగయ్యశాస్త్రి,
దావడివీధి—కోవూరు, నెల్లూరుజిల్లా.

పూర్తివివరములకు:-
శ్రీ రంగనాథ యాత్రాస్పెషల్‌సర్వీసు,
21/352, దాడివారివీధి - నెల్లూరు.

నాగలి మార్కు

ప్యాడీ మిక్చరు

ప్యాడీ మిక్చరు వాడుటకు సీజను ప్రారంభమైనది

అనుభవజ్ఞులచే శాస్త్రోక్తంగా తయారుజేయబడిన మా నాగలిమార్కు ప్యాడీమిక్చరులో నత్రజని నూటికి 13 పాళ్లు, భాస్వరం 8 పాళ్లు వున్నవి.

ఒక బస్తా 2 ఎకరములకు వాడవచ్చును

మా ప్యాడీ మిక్చరు వాడి

మీ పంటను అధికం చేసుకోండి

— దొరకు చోట్లు —

(1) కొడవలూరులోని మా ఫ్యాక్టరీ (2) నెల్లూరులోని మా ఆఫీసు (3) జిల్లా హోల్‌సేల్ కో-ఆపరేటివ్ హోల్‌సేల్‌స్టోర్సు, దాని అనుబంధ సంస్థలు (4) బుచ్చి, అల్లూరు, ఇందుకూరుపేట, ఈదూరు, కోట రూరల్ బ్యాంకులలోను; అల్లూరు క్రెడిట్‌సొసైటీలోను మా ప్యాడీ మిక్చరును పొందవచ్చును.

ఆంధ్ర బోన్ మిల్లు కంపెనీ,

ఫ్యాక్టరీ :: కొడవలూరు — ఆఫీసు :: నవాబుపేట, నెల్లూరు

Edited, Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Power Press, 170, Thipparajuvari Street, Nellore.